
# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 29-01-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:38 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## చైనాలో పెళ్లిళ్లకు దూరం

చైనా తీవ్ర జనాభా సంక్షోభంలో కూరుకుపోతోంది. దేశంలో జననాల రేటును పెంచేందుకు, యువతను పిల్లల్ని కనేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడం లేదు. గతేడాది దేశంలో జననాల సంఖ్య చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోవడమే ఇందుకు నిదర్శనం. ఈ పరిణామం చైనా ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుపై తీవ్రమైన ఆందోళనలను రేకెత్తిస్తోంది.

# వికసిత్ భారత్‌కు 2026
# పునాది సంవత్సరం

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ,జనవరి28,(నిజం చెపుతాం)**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి న్యూఢిల్లీ,జనవరి28,(నిజం చెపుతాం)రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు.



### మహారాష్ట్ర డిప్యూటీ సీఎం
# అజిత్ పవార్ మృతి

- ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ధ్రువీకరణ
- ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పి కూలిపోయిన విమానం
- సీఎం ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా జరిగిన దుర్ఘటన

**జనవరి28,(నిజం చెపుతాం)**
మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. విమానంలో ప్రయాణిస్తున్న ఇదుగురూ మరణించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారికంగా ధ్రువీకరించింది.



### చుక్కలనంటున్న
# పసిడి, వెండి

- నిరాటంకంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరల పెరుగుదల
- భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడుల వైపు ఇన్వెస్టర్ల మొగ్గు
- హైదరాబాద్‌లో రూ.1.65 లక్షలు దాటిన 24 క్యారెట్ల తులం బంగారం ధర

**జనవరి28,(నిజం చెపుతాం)**
బంగారం, వెండి ధరల పరుగు ఆగడం లేదు. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో పసిడి, వెండికి డిమాండ్ పెరిగి ధరలు రికార్డు స్థాయికి దూసుకెళ్తున్నాయి.



# నిఫా ఎఫెక్ట్

- పశ్చిమ బెంగాల్‌లో నిఫా కేసులతో అప్రమత్తమైన ఆసియా దేశాలు
- థాయ్‌లాండ్, నేపాల్, తైవాన్ ఎయిర్‌పోర్టుల్లో కొవిడ్ తరహా స్క్రీనింగ్
- బెంగాల్‌లో రెండే నిఫా కేసులు నమోదయ్యాయని స్పష్టం చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి28,(నిజం చెపుతాం)**
పశ్చిమ బెంగాల్‌లో నిఫా వైరస్ కేసులు వెలుగుచూడటంతో పలు ఆసియా దేశాలు అప్రమత్తమయ్యాయి. థాయ్‌లాండ్, నేపాల్, తైవాన్ వంటి దేశాలు తమ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కొవిడ్ తరహా ఆరోగ్య తనిఖీలను పునఃప్రారంభించాయి.

### గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ నాయకుల ది
# ఒకటే అబద్ధం

- కేసీఆర్ ఏడెనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని చెబుతున్నారని ఆగ్రహం
- పార్లమెంటులో బీజేపీ ఎంపీ అప్పు గురించి అడిగితే రూ.3.5 లక్షల కోట్లు అని తేలిందని వెల్లడి
- ఈరోజు ఓపిక లేని వ్యక్తి తెలంగాణను పాలిస్తున్నారని సీఎంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,జనవరి28,(నిజం చెపుతాం)**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకటే అబద్ధం చెబుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో ఏడెనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారని వారు చెబుతున్నారని, కానీ పార్లమెంటులో బీజేపీ ఎంపీ ఒకరు అడిగిన ప్రశ్నకు స్పష్టమైన సమాధానం వచ్చిందని అన్నారు. కేసీఆర్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని తేలిందని, అందులో కేసీఆర్ గద్దెను ఎక్కే నాటికి రూ. 72 వేల కోట్ల అప్పు తెలంగాణకు ఉందని తెలిపారు. అంటే కేసీఆర్ పదేళ్ల కాలంలో చేసిన అప్పు రూ. 2.5 లక్షల కోట్లు మాత్రమే అన్నారు. ఆ అప్పు తో కూడా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు.

### తల్లుల ఆశీర్వాదం,
# "నిజం ఎఫెక్ట్"

- మేడారం ప్రత్యేక పాయింట్ ఏర్పాటు.
- ఉన్నత అధికారుల ఆదేశాలతో, జాతర స్పెషల్ బస్సుల కేంద్రం.
- మహాదేవపూర్ నుండి 25 మంది భక్తుల రవాణా.
- ఆర్టీసీ ఎండి, రీజనల్ మేనేజర్ కు భక్తుల కృతజ్ఞతలు.
- మహాదేవపూర్ నుండి స్పెషల్ జాతర బస్సులు ప్రారంభించిన సర్పంచ్

8

**మహాదేవపూర్ జనవరి 28( నిజం న్యూస్)**



సమ్మక్క సారలమ్మ భక్తులకు, ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సదుపాయం, లేకపోవడంతో తల్లుల ఆశీర్వాదానికి, భక్తులు ప్రైవేట్ వాహనాల ఆశ్రయం, రాత్రి పగలు తేడా లేకుండా, తల్లులకు స్మరిస్తూ, ప్రయాణ ప్రాంగణంలో పడిగాపులు కాస్తున్నారు," 50 మంది భక్తులు ఉంటే కాల్ చేయండి"ఆర్టీసీ నిర్లక్ష్య ధోరణి, భక్తులకు ఇబ్బందులు," "నిజం న్యూస్" అక్షరాలకు సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదం తో కదిలిన ఆర్టీసీ ఎంట్రంగం, ఉదయాన్నే ఉన్నత అధికారుల ఆదేశాలకు అమలుకు శ్రీకారం చుట్టి జిల్లా రవాణా శాఖ మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణంలో, సమ్మక్క సారలమ్మ జాతర మేడారం ప్రత్యేక బస్సుల కేంద్రాన్ని, ప్రారంభించడం జరిగింది."



### ఇరాన్ కరెన్సీ
# చారిత్రక పతనం

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు కనిష్ఠ స్థాయికి పతనం
- అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 15 లక్షల రియాల్స్‌కు పడిపోయిన విలువ
- దేశవ్యాప్త ఆందోళనలు, ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణం

**జనవరి28,(నిజం చెపుతాం)**
ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ నిన్న చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక డాలర్‌కు 15 లక్షల రియాల్స్ చొప్పున స్థానిక ఎక్స్ఛేంజ్ కేంద్రాలు ధరను నిర్ణయించాయి.

# మేడారంలో భక్తులకు ధరల షాక్

- ప్రారంభమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర
- భక్తులను బెంబేలెత్తిస్తున్న ఆకాశాన్నంటిన ధరలు
- కోళ్లు, మేకల ధరలు రెట్టింపు.. గదుల అద్దెలు వేలల్లో
- చెట్టు కింద నీడకు కూడా అద్దె వసూలు చేస్తున్న వైనం
- ధరల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని భక్తుల విజ్ఞప్తి

**జనవరి28,(నిజం చెపుతాం)**



తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ధరల మోత తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జాతర పరిసరాల్లో నిత్యావసరాల నుంచి బస చేసే గదుల వరకు అన్ని ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతరలో అమ్మవార్లకు మొక్కుగా బెల్లం(బంగారం)తో పాటు కోళ్లు, మేకలను సమర్పించడం ఆనవాయితీ. దీన్నే అదునుగా చేసుకున్న వ్యాపారులు ధరలను విపరీతంగా పెంచేశారు. సాధారణంగా కిలో రూ. 420 పలికే మేకపోతు లైవ్, మేడారంలో రూ. 900 నుంచి రూ. 1000 వరకు విక్రయిస్తున్నారు.

### జనసేన కాదు..
# కామసేన

- ఎమ్మెల్యే శ్రీధర్ వీడియోపై భగ్గుమన్న ఆర్కే రోజా
- జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వీడియో లీక్‌పై రోజా తీవ్ర ఆగ్రహం

**జనవరి28,(నిజం చెపుతాం)**



జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన రాసలీలల వీడియో వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది జనసేన కాదని, మహిళల జీవితాలతో ఆడుకుంటున్న 'కామసేన' అని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం



పాలేరు, నేలకొండపల్లి. జనవరి 28 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 28-01-2026 న మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా సుద్దేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లి వెంకటేశ్వరరావు మరియు గరిడేపల్లి రామారావు ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా సుద్దేపల్లి గ్రామానికి చెందిన షేక్ సైదాబీ కి 27500/-రూ లు. తోట వెంకన్న కి 19000/-రూ.లు, బొంత అనూష కి 13000/-రూ.లు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో "మాట తప్పని" "మడిమ తిప్పని" అనే నినాదంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఈ రాష్ట్రంలోనే ఎవరైతే బీద, అతి బీద ప్రజలు అనారోగ్యానికి గురై కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుటకు స్తోమత లేని ప్రజలు వారి వైద్య నిమిత్తం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి వైద్యపరంగా అయ్యే ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల రూపాన మన ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ యొక్క సహాయ సహకారాలు మన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాయ సహకారాలతో వైద్య నిమిత్తం అయ్యే ఖర్చులు లబ్ధిదారులు పొందగలుగుతున్నారు. ఈ అవకాశాన్ని అనారోగ్య దృష్ట్యా వైద్యపరంగా ఖర్చు పెట్టలేని బీద, అతి బీద వారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ విధంగా రాష్ట్రంలోనే పేద ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు అందిస్తున్న మన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, షేక్ లాల్ బాబా, ఎర్రబోయిన కోటయ్య, మరియు కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అభిమానులు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం



పాలేరు, నేలకొండపల్లి. జనవరి 28 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 28-01-2026 న మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య చేతుల మీదుగా వారి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో "మాట తప్పని" "మడిమ తిప్పని" అనే నినాదంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఈ రాష్ట్రంలోనే ఎవరైతే బీద, అతి బీద ప్రజలు అనారోగ్యానికి గురై కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుటకు స్తోమత లేని ప్రజలు వారి వైద్య నిమిత్తం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి వైద్యపరంగా అయ్యే ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల రూపాన మన ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ యొక్క సహాయ సహకారాలు మన మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి సాయ సహకారాలతో వైద్య నిమిత్తం అయ్యే ఖర్చులు లబ్ధిదారులు పొందగలుగుతున్నారు. ఈ అవకాశాన్ని అనారోగ్య దృష్ట్యా వైద్యపరంగా ఖర్చు పెట్టలేని బీద, అతి బీద వారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ విధంగా రాష్ట్రంలోనే పేద ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు అందిస్తున్న మన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి గ్రామ సర్పంచ్ భూక్యా మౌనిక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ ముక్తాల రామకృష్ణ, కిసాన్ సేల్ అధ్యక్షుడు చిలకల లింగయ్య, కొయ్య శేషగిరిరావు, కడియాల నరేష్, బండారుపల్లి వెంకటేశ్వర్లు, గరిడేపల్లి రామారావు, షేక్ లాల్ బాబా, ఎర్రబోయిన కోటయ్య, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "వృక్షమిత్ర" డా: గోల్ల భూపతిరావుకు లైన్స్ క్లబ్ ఘన సన్మానం



భద్రాచలం జనవరి 28(నిజం చెపుతాంన్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:ఉషోదయ ఫౌండేషన్ తిరుపతి వారు భద్రాద్రి లో సాంస్కృతిక సంగీత జానపద గీతలను ఉభయ రాష్ట్రాలనుండి పిలిపించి కమ్మవారి సత్రం లో కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు హరితోత్సవ రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డా. గోళ్ళ భూపతి రావు కు ""వృక్ష మిత్ర "" అవార్డ్ ను ప్రదానం చేయడం జరిగినది. బుధవారం లయన్స్ క్లబ్ భద్రాచలం సభ్యులు వృక్ష మిత్ర అవార్డ్ గ్రహీత డా. గోళ్ళ భూపతి రావు ను చినజీయర్ మట్టం లోజరిగిన కార్యక్రమంలో ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ భవిష్యత్తు లో పర్యావరణ కార్యక్రమాలు ఇంకా నిర్వహిస్తానని భద్రాద్రి ని పచ్చని భద్రాద్రి గా తీర్చి దిద్దు తానని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు, కమల కుమారి, శిద్దారెడ్డి, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు లలిత. లయన్ యేగి సూర్యనారాయణ, లయన్ రామలింగేశ్వర రావు,లయన్ నరసింహ చారి లయన్ శ్రీనివాసరాజు లయ న్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ యూత్ నూతన అధ్యక్షుడిగా బోడ కళ్యాణ్ ఎన్నిక



నాగారం,జనవరి 28.నిజం. చెపుతాం...నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామం ప్రతిభ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బోడ కళ్యాణ్ ఎన్నికయ్యారు.బుధవారం నాడు పూలే అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో జరిగిన యూత్ సర్వ సభ్య సమావేశంలో అయన ఎన్నికయ్యారు.ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులుగా బోడ నాగన్న,ఉ పాధ్యక్షులుగా పేరాల దయానంద్,ప్రధాన కార్యదర్శిగా వంగూరి వంశీ,కోశాధికారిగా బోడ దిలీప్,సహాయ కార్యదర్శిగా పేరాల రాకేష్,సాంస్కృతిక కార్యదర్శిగా బోడ మధు,క్రీడాల కార్యదర్శిగా పేరాల సుభాష్ మొత్తం 8 మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది.ఈ కమిటీని తాజా మాజీ అధ్యక్షులు పేరాల గోపి ప్రకటించారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోడ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాల్లో మూఢ నమ్మకాల పట్ల అవగాహనా సేవ శిబిరాలు మరియు శాస్త్రీయ విద్య విధానం కొరకె మా ప్రతిభ యూత్ ప్రయాణం ఉంటుందని అన్నారు.పూలే అంబేద్కర్ మరియు భగత్ సింగ్ లాంటి ఎందరో మహనీయుల జీవిత చరిత్రలని ప్రజలకి మరియు విద్యార్థులకి చెప్పటం మరియు వారి ఆశయా సాధనకి కృషి చేయటమే మా లక్ష్యం అని ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ లో చేరిన భాగ్యనగర్ కాలనీ ముఖ్య నాయకులు.



జనవరి 28 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన ముఖ్య నాయకులు కమ్మం సురేందర్, పూసాల సంఘం అధ్యక్షులు పసులోటి శ్రీనివాస్, తో పాటు సంఘ ముఖ్య నాయకులు తిరుపతి, రమణ, నారాయణ, శ్రీహరి, తో పాటు కాలనీవాసులు, యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ బీజేపీ నాయకులు సాదం అరవింద్, భూపతి రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ సెంటర్ ను పరిశీలించిన పోలీస్ కమిషనర్

## నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందొబస్త్ ఏర్పాట్లు...





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28 ( నిజం చెపుతాం ) :- నిజామాబాదు జిల్లా లోని మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపల్ ఎన్నికలు 2026 లో భాగంగా నేడు నిజామాబాదు డివిజన్ లోని టౌ న్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని టీటీడీ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రంను పరిశీలించి , నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని , పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని , అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ని పాటించాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాదు ఎ.సి.పి బి. ప్రకాష్ , టౌ న్ 4 ఎస్.హెచ్.ఓ సతీష్ కుమార్, ఆర్.ఓ వెంకటేష్ , ఏ.ఆర్.ఓ రమేష్ గౌడ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రా లను పరిశీలించిన కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 29 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్ర పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధి కారి సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రా లలో ఆర్ వో లతో మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చేఅభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ కు సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కు వ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేం దుకు బయట షామియా నాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఫ్రీ స్క్రూటినీ ఉన్నందున నామి నేషన్లు తిరస్కరణకు గురయ్యే అవకాశం తక్కువగా ఉ ంటుందని ఆర్.వో చెప్పా రు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యా లు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించా లని అధికారులకు సూచించా రు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రి య నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకుకొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి





**- స్పోర్ట్స్ కల్చరల్ మీట్ లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలే క్రీడల్లో ఎక్కువగా రాణిస్తారు**

**- ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తా**

ఇచ్చోడ జనవరి 28,(నిజం చెపుతాం) పెరణ స్పోర్ట్స్ ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026 బుధవారం బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి వెల్కం నృత్యాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని, తెలంగాణ బిడ్డగా నందిని ఇంటర్నేషనల్ లో ఆడడం గౌరవమని వారిని ఆయన అభినందించారు.

# బాదంపల్లిలో వైభవంగా పోచమ్మ తల్లి వార్షికోత్సవాలు: పాల్గొన్న భూక్య జాన్సన్ నాయక్



జన్నారం,జనవరి 28,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామంలో వెలసిన పోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భూక్య జాన్సన్ నాయక్ ని శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్,సీనియర్ నాయకులు



ఫజల్ ఖాన్,ఒల్లల నర్సాగౌడ్,పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రాములు నాయక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్,మండల నాయకులు దుమాల్ల ఎల్లయ్య,ఇప్ప మహేష్,ప్రవీణ్,రాకేష్,కొండుకూరి రాజు మరియు బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు జునుగురు గణేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముజ్గి మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను ఆహ్వానించిన ఆలయ అధ్యక్షులు

జనవరి 28 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో ఫిబ్రవరి 1వ తేదీ 2 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్న ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను ఆలయ అధ్యక్షులు మల్లేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని, జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతో కీలకమని తెలిపారు.ఇందుకు గాను జిల్లా ఎస్పీ, జాతరకు



సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలి





### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

జనవరి 28(,నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్, జిల్లా పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు ప్రక్రియపై ఎటువంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ సిబ్బంది నివృత్తి చేయాలని తెలిపారు. అనంతరం నామినేషన్ స్వీకరణ కేంద్రాలు పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ దాఖలు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన అన్ని ఫారములు, రిజిస్టర్ లను జాగ్రత్తగా పూరించాలి అని తెలిపారు. అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు నామినేషన్ల స్వీకరణకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉండాలని చెప్పారు.అనంతరం జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు.

ముందుగా హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ వేసేవారికి సహాయపడాలని అన్నారు. తగినన్ని కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

నామినేషన్లు స్వీకరించే అధికారులతో మాట్లాడుతూ, ఎక్కడకూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ప్రతిరోజు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలని తెలిపారు. ఈ నామినేషన్ కేంద్రం తనిఖీలో ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి హెల్ప్ లైన్ ఏర్పాటు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఫిర్యాదుల స్వీకరణ కొరకు జిల్లాలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. 9100577132 నంబరు ను సంప్రదించడం ద్వారా మున్సిపల్ ఎన్నికలపై ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కొరకు హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# బాదంపల్లిలో గంగన్న కుటుంబాన్ని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,జనవరి 28,(నిజం చెపుతాం న్యూస్)
జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామానికి చెందిన మాల్యల గంగన్న తండ్రి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ బుధవారం వారి నివాసానికి వెళ్లి గంగన్న తండ్రి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆ కుటుంబానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులవ జనార్ధన్,సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్,సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,ఒల్లల నర్సాగౌడ్,పట్టణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్ గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాణావత్ రాములు నాయక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు



కొండుకూరి ప్రభుదాస్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు జునుగురు గణేష్,మండల నాయకులు దుమాల్ల ఎల్లయ్య,ఇప్ప మహేష్,ప్రవీణ్,రాకేష్,కొండుకూరి రాజు మరియు బాదంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం

గుడిహత్నూర్ జనవరి 28 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)తెలంగాణా ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ట్రేడర్స్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన, మెడిగూడ గ్రామానికి చెందిన, క్యాతం శివప్రసాద్ రెడ్డి నీ, గ్రామస్థులు, స్కూల్ యాజమాన్యం, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు, వారు మాట్లాడుతూ, ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిత్తు, ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాడని ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని వారు అన్నారు, ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్ అర్ ఓ రామారావు, స్థానిక సర్పంచ్ పరిచకి లక్ష్మి బాయి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చెన్నమనేని పవన్ రావ్, ఉ



పాధ్యాయులు బేతం సంతోష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాం తదితరులు ఉన్నారు.

# ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ని సన్మానించిన సర్పంచ్ - ఉప సర్పంచ్

నేరడిగొండ జనవరి 28( నిజం న్యూస్, ప్రతినిధి)77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేరడిగొండ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కి కుమారి గ్రామ సర్పంచ్ - ఉప సర్పంచ్, డాక్టర్" రాజు యాదవ్, మండల్ నవీన్ శుభాకాంక్షలు తెలిపారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు ఉత్తమ ఎస్సై పురస్కారం పొందిన సయ్యద్ ఇమ్రాన్ ని కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి, మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ప్రజల భద్రతకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని వారు తెలిపారు.




# స్పీకర్ కి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకుల నిరసన

నేరడిగొండ జనవరి 28 ( నిజం న్యూస్, ప్రతినిధి)జనవరి 26 నాడు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని, అలాగే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని రాహుల్ గాంధీ ని వ్యక్తిత్వంగా హననం చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు ఒక స్కిట్ చేయడం జరిగింది. వారి యొక్క చర్యలు నిరసిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నేరడిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీరసింగ్ ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రం లో బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి పాల్గొని. నిరసన తెలిపడం జరిగింది.ఈ సందర్భంగా బద్దం పోత రెడ్డి, మాట్లాడుతూ కేటీఆర్ ఇప్పటికైనా తన అహంకార వైఖరిని విడిచిపెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను హేళన చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేక్షించారని మరోసారి ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు చేస్తే కేటీఆర్ ను తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ తిరుగనీయకుండా



ఎక్కడికక్కడ అడ్డుకొని తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు.ఇట్టి నిరసన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఒ కిష్టాపూర్ సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్, రోల్ మామడ సర్పంచ్ తోడశం శంకర్, యాపల్ గూడా సర్పంచ్ కృష్ణ, కొరిటికల్ కె సర్పంచ్ భీమ్రావ్, కుంటాల బి సర్పంచ్ గంగారం , నేరడిగొండ సర్పంచ్ అభ్యర్థి ఖాజా భాయ్ యువ నాయకులు ఎండీ సద్దాం, సతీష్ నాయక్, రాహిల్ మాలిక్, షకీల్ ,ప్రవీణ్, సిద్ధు పాల్గొని కేటీఆర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మున్సిపాలిటి పదవులలో ఎస్టీలకు తీవ్ర అన్యాయం

### - లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్

నేరడిగొండ జనవరి 28( నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బల్దియా ఎన్నికల్లో రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలలో ప్రభుత్వం విడుదల చేసిన ( జి ఓ ఎంఎస్ నంబర్14, 13-01-2026) ప్రకారం ఎస్టీలకు ఏడు చైర్మన్ పదవులు రావాల్సి ఉండగా కేవలం ఐదు పదవులు మాత్రమే కేటాయించడం జరిగింది. దీనివల్ల రాష్ట్రంలోని ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లైవ్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్, ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో మొత్తం 2,996 వార్డులు ఉండగా, అధికారిక లెక్కల ప్రకారం ఎస్టిలకు లకు 180 వార్డులు కేటాయించారు. ఇది 6 శాతం.2011 జనగణన ప్రకారం జనాభా వార్డుల్లో 5.8% శాతం, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం రావలసిన చైర్మన్ పోస్టుల్లో కేవలం 4.13 శాతం మాత్రమే ఇవ్వడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని.ఈ అన్యాన్ని ఎవరు పూడుచురో ప్రభుత్వము ఆలోచించాలని అన్నారు. ధర్మంగా



రావాల్సిన వాట ప్రకారం 7 చైర్మన్ లు రావాల్సిన అవసరం ఉంది. అని తెలియ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం లో ఉన్న గిరిజన నాయకులు ఆలోచించి. రిజర్వేషన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేనియెడల గిరిజన నాయకులే బాధ్యత వహించాలి లేకుంటే జాతి ద్రోహులు గా మిగులుతారు.అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇంచార్జ్ రాథోడ్ పాండు లైవ్ బోథ్ నియోజవర్గం ఇంచార్జ్ సందీప్ రాథోడ్ లైవ్ మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతప్రాంతపు జీవనోపాధికి ఉపాధి హామీ పథకమే రక్ష

### - మన్రేగ లేకుంటే వలస జీవితాలు మొదలవుతాయి
### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

నేరడిగొండ జనవరి 28( నిజం న్యూస్, ప్రతినిధి)వేసవికాలంలో పర్వత ప్రాంతపు ప్రాంతాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమే జీవితాలను రక్షిస్తుందని, వలసలు నిరోధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.బోథ్ మండలంలోని నాగపూర్, జైనురు పల్లె గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలతో మన్రేగా బచావో సంగ్రామ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ కొత్త చట్టంతో సాంకేతిక సమస్యలతో పాటు పనుల నిర్వహణలో అడ్డంకులు కలిగే అవకాశాలు ఉన్నాయని, సదరు కూలీకి రెండుసార్లు ఫోటో తీయడం, డిజిటల్ మాస్టర్స్ సాధారణ కూలీలకు తమ హాజరు పడ్డదో లేదో తెలిసే అవకాశం లేదని, ఐరిష్ విధానాన్ని, యుక్తదార విధానాన్ని



వెనక్కు తీసుకొని పాత పద్ధతిలోనే పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, రాజకీయాల కోసం పథకాల పేరు మార్పు మంచిది.కాదనీ, పాత పద్ధతిలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగపూర్ సర్పంచ్ సిడాం దేవరావు, దన్నూర్ బి గ్రామ సర్పంచ్ ఎల్మా రోహిణి వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ పటేళ్లు, యువకులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ భూములకు నీటి సౌకర్యాన్ని కల్పించండి

### - .కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల

ఇచ్చోడ జనవరి 28,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా డిస్టిక్ షెడ్యూల్ ఆఫీసర్ డిడి సునీత ని రమేష్ బత్తులఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో కలిసిన సోనాల మండలంలోని కోటాకే శివారంలో గల ఎస్సీ కార్పొరేషన్ భూములను1995 -96 కాలంలో 27 మంది లబ్ధిదారులకు చెరో రెండు ఎకరాల చొప్పున ఎస్సీకార్పొరేషన్ ద్వారా భూమిని ప్రభుత్వం ఇచ్చిందని కానీ నీటి సౌకర్యం లేక నష్టపోతున్నామనివెంటనే బోర్లు మంజూరు చేసి దళిత రైతులను ఆదుకోవాలని సునీత మేడమ్ గారికి వినతి పత్రం అందజేశారు. మేడం సానుకూలంగా



స్పందించి త్వరలోనే బోర్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో భగత్ ప్రవీణ్, ఏరేకర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ పంద్రం సుగుణ

ఇచ్చోడ జనవరి 28,(నిజం చెపుతాం)ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతిలో ఉన్న అంగన్వాడీ కేంద్రమును సర్పంచ్ పంద్రం సుగుణ వార్డు మెంబర్స్ తో కలిసి సందర్శించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో బాలలకు నాణ్యమైన పౌష్టికహారంతో పాటు అట పాటలతో మంచి చదువు నేర్పలని ఎక్కువ మంది విద్యార్థులు కేంద్రానికి హాజరు అయ్యేట్టు చూడాలని అంగన్వాడీ టీచర్ తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆత్రం మోహన్ సెక్రటరీ మితున్ వార్డు మెంబెర్స్ నల్లోల రేవతిశివన్న ఆత్రం కవితదేవ్ రావ్ తోడషం వనిత నిలకాంత్ రావ్ అంగన్వాడీ మేడం సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు సెలవులు ఇవ్వకపోవడం 'ప్రజా ప్రభుత్వం' వైఫల్యమే!!

**- బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి - జాడి గంగాధర్**



జన్నారం,జనవరి 28,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి,మాజీ సర్పంచుల ఫోరమ్ జన్నారం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ విమర్శించారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.కోట్లాది మంది భక్తులు సెంటిమెంట్తో ముడిపడి ఉన్న మేడారం జాతరకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యత ఇచ్చిందని,కానీ ప్రస్తుత 'ప్రజా ప్రభుత్వం' విద్యార్థులు,ఉపాధ్యాయుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాలు పిల్లలతో కలిసి జాతరకు వెళుంటారని,సెలవులు లేకపోవడం వల్ల విద్యార్థులు అటు చదువుకు ఇటు మొక్కులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జాతర ప్రాముఖ్యత తెలిసి కూడా సెలవులు ఇవ్వకపోవడం ఘోరమని,ఇది ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ట అని ఆయన విమర్శించారు.వెంటనే స్పందించి జాతర ముగిసే వరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని,తద్వారా భక్తులు ప్రశాంతంగా మొక్కులు చెల్లించుకునేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28(నిజం చెపుతాం)జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులందరితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో, ఎఆర్వో ల నియామకం పూర్తయిందని అన్నారు. వివిధ దశల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి సరిపడినన్ని బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకున్నామని అన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని చెప్పారు. సరైన అనుమతి పత్రాలు లేనిదే పరిమితికి మించి నగదు వెంట తీసుకెళ్లడం నిషేధమని, దీనికి అనుగుణంగా ఆయా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని అన్నారు.



అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని, ఎన్నికల నిర్వహణ, ఫలితాల వెల్లడి తో సహా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈఓ శంకర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజాఉద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడిని సన్మానించిన జాన్సన్ నాయక్



జన్నారం,జనవరి 28,(నిజం చెపుతాం న్యూస్)సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కామన్ సర్పంచ్ పేరం శ్రీనివాస్ ని ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ వారి క్యాంప్ కార్యక్రమంలో శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం పాటుపడాలని సూచించారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు,అభివృద్ధి పనులపై చర్చించారు.గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పార్టీకి వెన్నెముక వంటి వారని వారి సమన్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పార్టీ శ్రేణులందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు జాడి గంగాధర్,మండల యువ నాయకులు సాయిని ప్రసాద్ నేత,మండల సోషల్ మీడియా అధ్యక్షులు జునుగురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డిపిఓ

**- సన్మానించిన కారోబార్ లు**

నేరడిగొండ జనవరి 28( నిజం న్యూస్ ప్రతినిధి):జిల్లా కలెక్టర్ చేతులమీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా ప్రదాత అవార్డు అందుకున్న ఆదిలాబాద్ జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ కి తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ల తరపున ఈరోజు వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దావతదే గంగారాం, నేరడిగొండ మండల అధ్యక్షుడు రాచకొండ పోశెట్టి, కుమారి గ్రామ కారోబార్ నందేడపు రాజు,హరిప్రసాద్, కమలాకర్, గంగయ్య పాల్గొన్నారు.



# ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం

**- అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**

భద్రాచలం జనవరి 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నూతన కార్యనిర్వహణ అధికారి గా బాధ్యతలు స్వీకరించినప్పటికీ దామోదర్ రావు,ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించారని అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి కొనియాడినారు.ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించినందుకు దేవస్థానం ఈవో దామోదర్ రావుని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం మరిన్ని వసతి సౌకర్యాలు కల్పించేలా కృషి చేయాలని, రామాయణం విశిష్టతను నేటి సమాజానికి రామాయణం యొక్క ఆవశ్యకతను తెలిపేందుకు రామాయణం పై జాతీయ సెమినార్ నిర్వహిద్దామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి దేవస్థానం ఈవో దామోదర్ రావుకు విజ్ఞప్తి చేశారు. దేవస్థానం ఈవో దామోదర్ రావుని సన్మానించిన వారిలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం పూర్వ అధ్యక్షులు రొ.డా.మడిపెద్ది రమేష్, కోశాధికారి రొ.ధనకొండ రాఘవయ్యలు పాల్గొన్నారు.



# బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుక్కుల పంపిణీ

**-పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్కులు అందించిన బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి**

ఇబ్రహీంపట్నం, జనవరి 28 (నిజం చెపుతాం)–: ఈరోజు ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ గవర్నమెంట్ స్కూల్లో (పదో తరగతి ఆల్ ఇన్ వన్ బుక్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ చక్కగా చదువుకోవాలని పై స్థాయికి రావాలని మంచి మార్గంలో నడవాలని మరియు చెడు వ్యసనాలకు అలవాటు కావద్దని మరియు వాటికి




దూరంగా ఉండాలని తల్లిదండ్రుల పేరుని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో కార్యాలయంలో సర్పంచుల సమావేశం

గరిడేపల్లి జనవరి 28 (నిజం చెపుతాం) బుధవారం రోజు గరిడేపల్లి ఎంపీడీవో ఆఫీసులో కొత్తగా ఎన్నుకున్న సర్పంచులు అందరికీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఆ మీటింగ్లో సర్పంచ్లు సాధక బాధలు సర్పంచులు కార్యదర్శులతో ఏ విధంగా ఉండాలి అనే చర్చ జరిగింది. సర్పంచులు అందరినీ కార్యదర్శులు సన్మానించారు. అలాగే కొత్తగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అయిన రాయినిగూడెం సర్పంచి గుండు రామాంజి గౌడ్ ని ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏపీఓ, సూపర్డెంట్, ఈసీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నుకోబడిన సర్పంచులు అందరూ కార్యదర్శులు అందరూ




ఈజీయస్ స్టాప్ మొత్తం పాల్గొన్నారు.

# పి .ఎం .ఇ ఓ విధానంతో అకాలేసియా కార్డియా బాధితురాలికి ఉపశమనం కలిగించిన మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్యులు

జనవరి 28 సూర్యపేట నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తొండ తిరుమలగిరి కి చెందిన కొడిదల ధనలక్ష్మి వయసు 63 సంవత్సరాలు ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బందులు కలిగించే అన్నవాహిక (ఈసోఫేగస్) కదలికల సమస్యలు మొదట్లో గుర్తించబడకపోయినా, కాలక్రమేణా పోషక




లోపం, బరువు తగ్గడం మరియు జీవన నాణ్యత తగ్గడానికి దారితీస్తాయి. అలాంటి అరుదైన కానీ తీవ్రమైన వ్యాధుల్లో అకాలేసియా కార్డియా ఒకటి. ఈ వ్యాధిలో అన్నవాహిక చివరి భాగంలోని మసిల్ సడలకపోవడం వల్ల ఆహారం కడుపులోకి వెళ్లదు. దీనికి సకాలంలో గుర్తింపు మరియు అత్యాధునిక మినిమల్లి ఇన్వేసివ్ చికిత్స అవసరం. ఇలాంటి క్లిష్టమైన కేసులో, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ వైద్యులు ,పెరి ఓరల్ ఎండోస్కోపి మయోటమి అనే ఆధునిక ఎండోస్కోపిక్ విధానంతో ఓ వృద్ధ మహిళకు విజయవంతంగా చికిత్స అందించారు. సంవత్సరాలు), ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బందితో 10/12/2025న యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లో చేరారు. ఎండోస్కోపీ, బేరియం స్వాలో పరీక్ష మరియు ఈసోఫేజియల్ మానోమెట్రీ ద్వారా ఆమెకు టైప్ వన్ అఖిలేష్యా కార్డియా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆమెకు హైపర్‌టెన్షన్ మరియు హైపోథైరాయిడిజం కూడా ఉండటం వల్ల కేసు మరింత క్లిష్టంగా మారింది.నిర్ధారణటైప్ఉ× అకాలేసియా కార్డియాడిస్ఫాజియా (ఆహారం మింగడంలో ఇబ్బంది)హైపర్‌టెన్షన్హైపోథైరాయిడిజంచేసిన చికిత్సలుసమగ్ర వైద్య పరిశీలన మరియు విభాగాల మధ్య చర్చల అనంతరం, రోగికి పి ఓ ఈఎం విధానం నిర్వహించాలని వైద్య బృందం నిర్ణయించింది. 10/12/2025న ఈ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం



అన్నవాహికలో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆహారం సజావుగా వెళ్లినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయింది. బేరియం పరీక్షలో లీకేజ్ లేనట్లు తేలింది.శస్త్రచికిత్స అనంతరం యాంటీబయోటిక్స్, ద్రవ చికిత్స, ఆమ్ల నివారక మందులు మరియు సహాయక చికిత్సలు అందించారు. రోగి ఆరోగ్యం వేగంగా మెరుగుపడింది. 11/12/2025న ఆమెను స్థిరమైన ఆరోగ్య పరిస్థితితో డిశ్చార్జ్ చేశారు.ఈ కేసు, క్లిష్టమైన గ్యాస్ట్రోఇంటెస్టైనల్ మరియు అన్నవాహిక సంబంధిత వ్యాధుల చికిత్సలో యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేటలో అందుబాటులో ఉన్న అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన విశిష్టమైన వైద్య సేవలకు నిదర్శనంగా నిలుస్తోంది. అనుభవజ్ఞులైన గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు, అత్యాధునిక ఎండోస్కోపీ సదుపాయాలు మరియు 24/7 క్రిటికల్ కేర్ మద్దతుతో కూడిన వైద్య సేవలు అందించడంలో యశోదా హాస్పిటల్స్ నిరంతరం ముందంజలో ఉంటుందని యాజమాన్యం తెలిపింది. అన్ని యశోదా శాఖల్లో అత్యాధునిక ఎండోస్కోపిక్ మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాలు మరియు ఐసీయూ సేవలు అందుబాటులో ఉండి, అత్యంత క్లిష్టమైన జీర్ణవ్యవస్థ మరియు అన్నవాహికకు, ఉదరానికి సంబంధించిన రోగాలకు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు – ఎ. వాసుకిరణ్ రెడ్డి ఉ 97057 71230 / 99499 98378

# భద్రాచలంలో50.4.కేజీ.గంజాయి పట్టివేత

భద్రాచలం జనవరి 28 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్, షానవాజ్ ఖాసీం ఆజ్ఞానుసారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.తిరుపతి ఆధ్వర్యం లో ఎస్సై సిహెచ్.శ్రీ హరి రావు మరియు సిబ్బంది కలిసి భద్రాచలం, నెల్లిపాక రోడ్డు లో తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాచలం ఇసుక రీచ్ సమీపం లో అనుమానాస్పదంగా కనిపించిన ఒక ఎఫ్ ఐ ఏ టి కారు ను ఆపి తనిఖీ చేయగా దాని లో మొత్తం 50.4 ఎస్త్ర ల ఎండు గంజాయి లభ్యమైంది. తదుపరి విచారణ లో ఇట్టి గంజాయి ని తిరువనంతపురం (కేరళ)కి చెందిన ఏ1) అక్షయ్ సురేష్ ,ఏ2)



కుంజుమాన్ సురేంద్రన్ మినిమోల్ మరియు ఏ3) అనంత కృష్ణన్ లు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి తిరువనంతపురం (కేరళ) కు తరలిరిస్తు పట్టుబడినారు . తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని, ఏఐఏటి కార్ ను , ముగ్గురు ముద్దాయిలను , 4 సెల్ ఫోన్లను మరియు రూ. 17 వేల నగదును సీజ్ చేసి ( వీటి మొత్తం విలువ 28 లక్షల 70 వేల రూపాయలు) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది.. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యం.ఏ.కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్, హనుమంతరావు, వీరబాబు , ఉపేందర్ లు పాల్గొన్నారు.నోట్,ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని ఈ ఎస్ తిరుపతి తెలియజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఉత్తమ సేవ అవార్డ్ గ్రహీతకు సన్మానం.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 28 (నిజం చెపుతాం)నారాయణ పేట జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న భీమసేన్ కు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సంద ర్భంగా వారి మిత్ర బృందం మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. కార్యాలయ అధికారు లకు,ఉద్యోగులకు,సిబ్బందికి మిఠాయి పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇంకా ఉత్తమ మైన సేవలు చేయుటకు భగవంతుడు శక్తి , సామర్థ్యా లు ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సూపరిం డెంట్లు నారాయణ నాయక్, ఎండి. మగ్దూమ్, అబీబ్, కార్యాలయ ఉద్యోగులు శ్రీను,అనిల్,సుజాత, మిత్రబృందం హెచ్.నర్సింహా, తిరుపతి గౌడ్,శ్రీనివాస్, మురళీ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తిపీఠం తెలుగు డైరీ ఆవిష్కరణ




నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 28 ( నిజం చెపుతాం)శక్తి పీఠం మార్గదర్శకులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్, శక్తి పీఠం ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా మంగళవారము స్థానిక శక్తి పీఠం ప్రాంగణంలోని స్వామి శాంతానంద సభా మండపంలో శక్తి పీఠం తెలుగు డైరీలను ఆవిష్కరించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే సంపూర్ణ పంచాంగం , హిందూ పండుగలతో కూడిన ఏకైక తెలుగు డైరీ శక్తి పీఠం నుండి వెలువడటం ఈ ప్రాంతవాసులందరికీ గర్వకారణమని ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్ అన్నారు.ఇట్టి కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్ , నంది రాజశేఖర్ , కర్ని గంగాధర్ రెడ్డి , ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకులబాలప్ప,శక్తి పీఠం ఉద్యోగ బృందం , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత కాకినాడ జిల్లాగ తీర్చి దిద్దాలి..





**- బాల వివాహ్ విముక్త్ భారత్ ప్రచార కార్యక్రమాలు విజయవంతం చేయాలి..**

**- బాల వివాహ్ విముక్తభారత్ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్..**

కాకినాడ, జనవరి 28 (నిజం ప్రతినిధి):జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ -- సీఆర్ఏఎఫ్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ - జేఆర్సీ సంయుక్తంగా బాల వివాహ్ విముక్త్ భారత్ రథం ప్రచారాన్ని బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ రహిత జిల్లాగా కాకినాడ నుంచి ఎందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన బాల వివాహ్ విముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు చేరేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమం జిల్లాలో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు కొనసాగుతుందన్నారు.బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల వివాహాల నిర్మూలనే లక్ష్యంగా గ్రామ గ్రామానికి, వార్డు వార్డుకు అవగాహన రథం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. బాల్య వివాహం ఒక చట్టపరమైన నేరం.. రండి..మనందరం కలిసి దీనిని మూలాలు నుంచే నిర్మూలిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, బాల్య వివాహ నిషేధ చట్టం -- 2006 ప్రకారం శిక్షార్హమైన నేరమని ప్రజలకు వివరించడం, ఈ ప్రచార వాహనం కాకినాడ జిల్లా లోని అన్ని మండలంలో ఉన్న దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు ఇతర పెళ్లి చేసి ప్రదేశాలలో తిరుగుతిందని ముఖ్యముగా కాకినాడ మండలం, పెదపూడి, తాళ్లరేవు, సామర్లకోట, యూ కొత్తపల్లి లోని అన్ని గ్రామములలో ప్రచారం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకటరావు, పీఓఎన్ఐసీ జి. విజయ, పీఓఐసీ బి. శ్రీనివాస్, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కుమారి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బి. లక్ష్మి, ఆర్. పుష్ప, బి.చంద్రిక, బి.రత్న పాల్గొన్నారు.

# సీనియర్ నేత సత్యం ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాజులూరు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... జనవరి 28..నిజం చెపుతాం న్యూస్..సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల ప్రజల్లో రోజురోజుకీ మరింత విశ్వాసం, ఆదరణ పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కాజులూరు మండలం శీల గ్రామంలో 50 మంది వైసీపీ కార్యకర్తలు గ్రామ సర్పంచ్ కోమల వెంకటరమణ ఆధ్వర్యంలో వాసంశెట్టి సత్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ సత్యం తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ మరోసారి స్పష్టమైంది అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం ఇన్సూరెన్స్ పాలసీను అమలు చేస్తుందన్నారు. టీడీపీ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు తెలిసేలా కార్యకర్తలు చొరవ తీసుకోవాలని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమం శీల గ్రామం సర్పంచ్ కోమల వెంకటరమణ, కూటమి పార్టీ నాయకుల సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుందని విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే నాయకత్వం తెలుగుదేశం పార్టీదేనని, రాష్ట్ర భవిష్యత్తు కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.తెలుగుదేశం పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందించని వైసీపీ వైఖరికి విసిగి, సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంపై విశ్వాసంతో టీడీపీలో చేరినట్లు పేర్కొన్నారు.

# 18వసారి రక్తదానం చేసిన పాత సంతోష్

**- అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు**



నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ జనవరి 28 బుధవారం

మానవతా దృక్పథంతో స్పందించిన సంతోష్ పాత వేములవాడ పట్టణానికి చెందిన తెడ్డు దుర్గమ్మ అనే పేషంటుకు ఓ పాజిటివ్ బ్లడ్ అత్యవసరం ఉందని సమాచారం అందిన వెంటనే మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యుడు పాత సంతోష్ అమృత నర్సింగ్ హోమ్ వెళ్లి పేషంటుకు ఓ పాజిటివ్ రక్తం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ అన్నిదానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని అన్నదానం చేయడం వల్ల ఒక పేదవాడికి ఒక్కపూట భోజనం అందించామనే సంతృప్తి ఉంటుందని, అదే అపత్తులో ఉన్న వారికి రక్తదానం చేస్తే అతని ప్రాణాన్ని నిలబెట్టినవారం అవుతామని, రక్తదానం చేయడం వల్ల మనకు నష్టం జరుగుతుందనే అపోహ వదిలేయాలని, అంతేకాకుండా రక్తదానం చేయడంవల్ల ఇట్టి రక్తం 24 గంటల్లో మనకు సమకూరుతుందని అన్నారు. వీరి వెంట లాబ్ టెక్నిషియన్ తెలు సుధాకర్ వున్నారు.

# ప్రభుత్వాసుపత్రికి 100 పరుపులు అందజేత





కాకినాడ, జనవరి 28 (నిజం ప్రతినిధి):కాకినాడ నగరంలోని వివిధ సేవా కార్యక్రమాలను అందిస్తున్న "మేము సైతం" స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో 100 పరుపులను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి రోగుల సేవా నిమిత్తం అందించారు. ఈ పరుపులను బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి సమక్షంలో అందించారు. ఈ 100 పరుపుల కార్యక్రమానికి డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, దుగ్గన నాగబాబు, సుంకర నాయుడు, కొలగాని మూర్తి, పుప్పాల కుమార్, మాధవరావు, బుజ్జి, రాము, కొండమూరి గంగాధర్, అబ్బిరెడ్డి శ్రీను, చక్రధరరావు, సభ్యులు సహకరించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువలతో సన్మానించారు. "మేము సైతం సేవా సంఘం" సారథ్యంలో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు మరిన్ని సహాయ సహకారాలు అందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లత

**గత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమి**



నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ జనవరి 28 బుధవారం కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు..గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు..వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉ ఒడాలని పిలుపునిచ్చారు..

# పారదర్శకంగా వేములవాడ మున్సిపల్ ఎన్నికలు

**- ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలి**



నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ జనవరి 28 బుధవారంవేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 28 వార్డులకు పది మంది ఆర్వోలతో పాటు అసిస్టెంట్ ఆర్వోలను నియమించినట్లు చెప్పారు. వీరికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ వద్ద నివృత్తి చేసుకోవచ్చన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ప్రతిపాదకుడు, మరో ఇద్దరిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు.

# నూతనంగా ఎన్నుకోబడ్డ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం



చందుర్తి జనవరి 28(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని, అలాగే టి యు డబ్ల్యు జే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ ను సర్పంచ్ పులి సత్యం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి లు సన్మానించారు, అనంతరం సర్పంచ్ పులి సత్యం మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా లింగాల తిరుమల్ ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉన్నదని ఫోర్త్ పిల్లర్ గా చెప్పుకునే మీడియా ప్రతి సమస్యను కళ్లకు కట్టినట్టుగా ప్రజలకు మరియు ప్రభుత్వానికి ఒక వారధిగా చూపిస్తుందని అన్నారు, చందుర్తి గ్రామ అభివృద్ధిలో మీడియా సహాయ సహకారాలు అందించాలని ఏ సమస్య ఉన్న పరిష్కరించుకొని అభివృద్ధిలో ముందుకు వెళతామని అన్నారు, మీడియా మిత్రులు కూడా సమస్యలన్నీ మా పాలకవర్గానికి తెలియజేసినట్లయితే ప్రజల్లో ఉన్న సమస్యలను తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు, అలాగే చందుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల్ మాట్లాడుతూ చందుర్తి సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించడం నాకు ఆనందంగా ఉన్నదని ప్రజల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో మీతో పాటు ముందుండి పనిచేస్తామని, గ్రామ అభివృద్ధిలో మా ప్రెస్ క్లబ్ కార్యవర్గం మీతో పాటు పనిచేస్తున్నదని అధ్యక్షులు తిరుమల్ అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, గౌరవ అధ్యక్షులు లింగాల లింగయ్య, ఏనుగుల కృష్ణ, ఉపాధ్యక్షులు రాజూరి విష్ణు కుమార్,ప్రధాన కార్యదర్శి మ్యకల కొమురయ్య, యాకోబ్, మధు, బొట్లవారు శ్రీనివాస్, రాజూరి సద్గుణ చారి, రాజూరి రఘురామ్, కార్తీక్ నిశాంత్, అలాగే వార్డు సభ్యులు మీడియా మిత్రులు పాల్గొన్నారు,

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





ఆత్మకూర్(ఎం) జనవరి 28(నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరటికల్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన మరియు గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ఉప్పలపహాడ్ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా వుంటుందని అన్నారు గ్రామాలు అభివృద్ధి చేసే బాధ్యత నాది అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తా సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందజేస్తా అని తెలిపారు ఈ కార్యక్రమం లో కోరటికల్ సర్పంచ్ కట్టేకోలా సుశీల హన్మంత్ ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్ట్ లో రొయ్య పిల్లల విడుదలలో వివాదం

**రొయ్య పిల్లల పంపిణీలో అవినీతి**
**కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన అధికారులు**
**అధికారులతో కుమ్మక్కైన మత్స్యశాఖ సొసైటీ సభ్యులు**
**ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం**
**జిల్లా పరిపాలనధికారి (కలెక్టర్) స్పందించాలి**
**తక్షణమే అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**డిండి సర్పంచ్ నల్లగంతుల రవి**






డిండి జనవరి 28, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో దుందుబి ఉప నది మత్స్యకారులకు ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో, ప్రాజెక్ట్ ల్లో చేప పిల్లలను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం డిండి ప్రాజెక్ట్ రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు అధికారులు వచ్చారు. ఈ ఏడాది ప్రాజెక్ట్ అధికారుల లెక్కల ప్రకారం 5 లక్షల రొయ్య పిల్లలను వదలాల్సి ఉంది. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ రెండు డీసీఎంలలో ప్రాజెక్ట్ వద్దకు తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న పలువురు మత్స్యకారులు అక్కడకు చేరుకున్నారు. డీసీఎంలలో తీసుకొచ్చిన రొయ్య పిల్లలు తక్కువ గా ఉన్నట్లు అనుమానం రావడంతో వాటిని లెక్కిం చగా సుమారు 15,700 మాత్రమే ఉన్నాయి. దీంతో రొయ్య పిల్లలు తక్కువ రావడంపై డీఎఫ్ రాజారాంతో పలువురు మత్స్యకారులు, స్థానిక సర్పంచ్ రవి గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. కాంట్రాక్టర్ తక్కువ రొయ్య పిల్లలను తీసుకురావడం ఏంటని ప్రశ్నించారు. అనంతరం డీఎఫ్ మాట్లాడుతూ మత్స్యకారులు లెక్కించిన సంఖ్యను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, మిగతా రొయ్య పిల్లలు రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రాజెక్ట్ వదులుతామని తెలిపారు. కాగా, రొయ్య పిల్లల విడుదల విషయంపై ఎఫ్ఎఓ మారయ్యకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై కూడా మత్స్యకారులు గ్రామ సర్పంచ్ అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. డిండి గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూమత్స్య కార్మికులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమం చేశారు. కార్యక్ర మంలో భాగంగా మంగళవారం డిండి మండల కేంద్రంలోని మత్స్య శాఖ సొసైటీ ముఖ్యులు మేంబర్లు, అధికారులతో కుమ్మకై లక్షలో లాభాలు పొందుతున్నారు. పురాతన కట్టడమైనా డిండి ప్రాజెక్ట్ ను నేటి విద్యాసాగర్ రావు గా పిలవబడే ప్రాజెక్టులో 5 లక్షల నీలకంటే రొయ్య పిల్లలు, పిఎల్ 20 సైజ్ వదిలాల్సి ఉండంగా వాటిని లెక్కించగా కేవలం 15 -20 వేలు రొయ్య పిల్లలు మాత్రమే వదలడం జరిగింది. ఇటి విషయంపై నల్గొండ జిల్లా అధికారి ఏడీ రాజారాం నిలదీయగా..5 లక్షల రొయ్య పిల్లలు రావాల్సింది ప్రస్తుతం 15 నుంచి 20వేలు ఉన్నాయి. మిగతావి త్వరలో వస్తాయని చేతులు దులుపుకోవడం జరిగింది. అది కారులు, మత్స్య శాఖ సొసైటీ కొద్దిమంది ముఖ్య మెంబర్లతో కలిసి 5 లక్షల పిల్లలు డిండి ప్రాజెక్టులో వదిలినట్లు తీర్మానం చేసుకోవడం జరిగింది. ప్రతిసారి ఇదేవి ధంగా జరుగుతుందని మత్స్యశాఖ సొసైటీ కార్మికులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నత అధికారులు, కలెక్టర్ స్పందించి ఈ అవినీతిపరులపై అధికారుల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిండి సర్పంచ్ నల్లగంతుల రవి,మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, మత్స్యకారులు తిర్పతయ్య, రాములు, సత్తయ్య, చంద్రయ్య, కాశన్న తదితరు లు పాల్గొన్నారు. అమృత్, సాయి, రషీద్, బాసీద్ తిరుపతి ఉన్నారు.

# ఆపదలోవున్న ఆటోడ్రైవర్ కు ఏజేఆర్ ఆర్థిక సాయం



వలిగొండ జనవరి 28 (నిజం చెపుతాం)వలిగొండ పట్టణానికి చెందిన బత్తిని యాదగిరి ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇటీవల హనుమాపురంలో జరిగిన రోడ్డు యాక్సిడెంట్ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతోపాటు వెన్నుపూసకు దెబ్బ తగిలి పక్కటెముకలు విరగడం జరిగింది. ఈ ప్రమాదంతో ఆయన పని చేయలేని పరిస్థితి ఏర్పడటంతో కుటుంబ జీవనం కష్టాల్లో పడింది. చికిత్స కోసం భువనగిరిలో ఉంటున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి స్పందించి ఏజేఆర్ టీం సభ్యులను యాదగిరి ఇంటికి పంపించి రూ.5,000/- నగదు ఆర్థిక సాయం అందజేశారు.

# రోడ్డుకు ఇరువైపుల కంప చెట్ల తొలగింపు



వలిగొండ జనవరి 28 (నిజం చెపుతాం)మండలం పరిధిలోని అర్రూరు గ్రామం నుండి జంగారెడ్డిపల్లి దుర్గమ్మ గుడి వరకు ఉన్న మట్టి రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంప చెట్లను బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి తన సొంత నిధులతో జెసిపి, డోజర్లతో మరమ్మత్తు పనులు చేయించారు. రోడ్డు వెంట గుంపుగా ఉన్న చెట్లపొదలను తొలగించినందుకు రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోచంపల్లి మున్సిపల్ 4వ వార్డు సిపిఎం అభ్యర్థిగా వడ్డెపల్లి యాదగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జనవరి 28(నిజం చెపుతాం)నిరంతరం ప్రజా ఉద్యమాల్లో,పోరాటాలలో ముందుండి పని చేస్తున్న 4వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డెపల్లి యాదగిరిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం పోచంపల్లిలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో జరిగిన సిపిఎం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు నుండి సిపిఎం అభ్యర్థిగా వడ్డేపల్లి యాదగిరి పోటీ చేస్తున్నారని తెలియజేసినారు. సిపిఎం పార్టీ మున్సిపల్ పట్టణం ఏర్పడిన గత ఆరు సంవత్సరాల నుండి పట్టణ సమగ్రాభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించామని తెలిపారు. పట్టణంలో ఉన్న మురికి కాలువలు, రోడ్లు,వీధిలైట్లు అన్ని వార్డులలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు పలుమార్లు పోరాటాలు కొనసాగించామని అన్నారు. పట్టణంలో పెద్ద చెరువులో మట్టి అమ్మొద్దని,ప్రభుత్వ స్థలాలను అక్రమంగా అమ్ముకోవద్దని ఉద్యమాలు నడిపి ప్రజల పక్షాన సిపిఎం పార్టీ నిలబడిందని తెలియజేశారు. పట్టణంలోని చేనేత కార్మికుల సమస్యలు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు,మున్సిపల్ కార్మికుల మస్యలు,సంఘటిత,అసంఘటిత,అమాలి వర్కర్స్ ల సమస్యలను పరిష్కరించాలని నిరంతరాయంగా సిపిఎం పార్టీ పోరాటాలు నడుపుతోందని తెలిపారు. పోరాటల చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ రానున్న కాలంలో పోచంపల్లి పట్టణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించడానికి,మున్సిపల్ సమావేశాల్లో ప్రజల వానిని,బానిని వినిపించడానికి నాలుగో వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న వడ్డేపల్లి యాదగిరిని వార్డులోని ప్రజలందరూ అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొట రామచంద్రారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్యతో పాటు పార్టీ సభ్యులు,వార్డు ప్రజలు చంద్రకళ,అననాయం,రామచంద్రం,బాలయ్య,రాజన్ బాబు,కుమార్,మంగమ్మ,యాదమ్మ,అండాలు,మంజుల,ఉషయ్య,రమేష్,వెంకటమ్మ,దానయ్య,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆత్మకూర్(ఎం)జనవరి 28(నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఉప సర్పంచ్ మెట్టు లలిత వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికే తన ప్రథమ ప్రాధాన్యం





**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:జనవరి 28(నిజం చెపుతాం)పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.పట్టణంలోని ఎనిమిదో వార్డులోని రాంనగర్,సీతానగర్,జంకానగూడ ప్రాంతాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ చైర్మన్ బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తీ,కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్,పట్నం మహేష్,భరత్ గౌడ్,నరేష్,సిరిపంగ నాగరాజు,గోపే శివ,కడారి నరేష్ యాదవ్,ఇఫ్తికార్,జలీల్ వార్డు కార్యకర్తలు,మైనారిటీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరులో రేపటి నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు



మోటకొండూరు:జనవరి 28(నిజం చెపుతాం)మోటకొండూరు మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. సీఎం కప్ క్రీడలలో భాగంగా ఈ క్రీడోత్సవాలు 2026 జనవరి 29వ తేదీన మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు. ఈ క్రీడోత్సవాలలో మోటకొండూరు మండలంలోని మోటకొండూరు,చాడ,అమ్మనబోలు అనే మూడు క్లస్టర్లకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు. కబడ్డీ, వలిబాల్,ఖోఖో,యోగ,చెస్,కరాటే,అథ్లెటిక్స్ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు తప్పనిసరిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాజరుకావాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కలకోట రాజగోపాల్,ఫిజికల్ డైరెక్టర్లు నాతి మల్లేశం,కె.నాగరాజు,ఎం.గోపాల్,సీనియర్ ఉపాధ్యాయులు ఏ.భాగ్యశ్రీ,వై.రాజశేఖర్ రెడ్డి,జి.విశ్వరూపం,సిహెచ్.శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన పాతగుట్ట బ్రహ్మోత్సవాలు





యాదగిరిగుట్ట,జనవరి28(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పాత గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పాత గుట్ట బ్రహ్మోత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తులు వస్తారని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని తరించాలని కోరారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ మాట్లాడుతూ బుధవారం నుండి పాత గుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయని అన్నారు. 30వ తేదీన స్వామివారి ఎదుర్కొండ్లు 31న కళ్యాణ మహోత్సవం ఒకటవ తేదీన రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆ తదుపరి అష్టోత్తర శతఘటభిషేకంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి అర్చక స్వాములు కూడా విచ్చేసారని అన్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించాలని కోరారు. అన్నదాన కార్యక్రమం భక్తులకు ప్రసాద వితరణ తదితర అన్ని ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఆయన వెంట అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వేరుశనగ రైతులకు శిక్షణ కార్యక్రమం



మునుగోడు జనవరి 28 (నిజం న్యూస్): మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వేరుశనగ పంట వేసిన రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ వేరుశనగ రైతులకు వేరుశనగ పంట లోని యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్, గ్రామ సర్పంచ్ మాల్గు శ్రీను, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ రైతులు భీమనపల్లి శంకరయ్య, మహేశ్వరం శంకరయ్య, జాజుల యాదయ్య, జాజుల కృష్ణయ్య, మునుకుంట్ల పరమేష్, నందిపాటి భూపాల్, లింగాల శేఖర్, నరసింహ, ఏనుగుల రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు...

# మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

మునుగోడు జనవరి 28 (నిజం న్యూస్): మునుగోడు మండల అన్ని గ్రామ పంచాయతీల నూతన సర్పంచులకు కార్యవర్గానికి తెలియజేయునది ఏమనగా తేదీ 29-1-2026 రోజున మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం కావడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి మండల ఎంఈఓ, ఎమ్మార్వో, ఎస్సై గారు మునుగోడు మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, వివిధ శాఖల ఆఫీసర్స్ అందరూ హాజరు కావడం జరుగుతుంది కావున ప్రతి గ్రామ పంచాయతీ నుండి నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము...

# ఆలేరు మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు






**- ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి : అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

ఆలేరు జనవరి 28 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో జరుగుతున్న 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో,ఆలేరు మున్సిపాలిటీలో ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంత రావు స్వయంగా పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు సందర్భంగా మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్,అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి,నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారు,ఎన్ని నామినేషన్ పత్రాలు జారీ అయ్యాయి,అవి ఏ ఏ వార్డులకు సంబంధించినవో అన్న పూర్తి వివరాలను రిజిస్టర్లో కచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే నామినేషన్ పత్రాలను స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,అభ్యర్థులు సమర్పించే అన్ని పత్రాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే నామినేషన్లను స్వీకరించాలని సూచించారు.చిన్న తప్పిదాలు కూడా అభ్యర్థులకు సమస్యగా మారే అవకాశం ఉన్నందున,అధికారులు పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎన్నికల నియమావళి ప్రకారం నిష్పక్షపాతంగా,సజావుగా జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని,అందువల్ల అధికారులు బాధ్యతతో,జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా మున్సిపల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది,రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చ జరిగింది.

# డిగ్రీ కళాశాల ప్రవేశాలకు ప్రచారం ప్రారంభం

ఆలేరు జనవరి 28 (నిజం చెపుతాం)ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రచారాన్ని అధ్యాపక బృందం ప్రారంభించింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి,అక్కడి విద్యార్థులకు డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,ఆధునిక ల్యాబ్స్,ఉద్యోగావకాశాల కోసం ప్రత్యేక కోర్సులు,విద్యార్థుల అభివృద్ధికి అందించే వివిధ సదుపాయాలపై అవగాహన కల్పించారు.ఉన్నత అర్హతలు కలిగిన అధ్యాపకులు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తున్నారని,తల్లిదండ్రులు మరియు పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం కోరారు.ఈ కార్యక్రమంలో



దోస్త్ కన్వీనర్ నందకుమార్తో పాటు ఇతర అధ్యాపక బృందం సభ్యులు పాల్గొని,విద్యార్థులను డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి ప్రోత్సహించారు.

# బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**-రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం.**

ఇబ్రహీంపట్నం, జనవరి 28 (నిజం చెపుతాం)-: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు హాజరయ్యారు. అలాగే పార్టీ అధిష్టానం నియమించిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీ నందికంటి శ్రీధర్ గారు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య



నాయకులు సత్తు వెంకటరమణ రెడ్డి , కర్నాటి రమేష్ వారితో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# .నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు






**- .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో.. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

రామగుండం జనవరి 28,( నిజం న్యూస్)నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి,మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో.. నామినేషన్లు స్వీకరిస్తున్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు,62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు.నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి,సుజాత,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గోన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్లను సందర్శించిన ఎసిపి గోదావరిఖని ఎం. రమేష్

రామగుండం జనవరి 28,( నిజం న్యూస్)మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో..రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు నామినేషన్ కేంద్రాలను గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి తో కలిసి,సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్, ఎన్నికల సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యలు,శాంతియుత వాతావరణంలో



నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై సూచనలు చేశారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.100 మీటర్స్ దూరం లోనే అందరి ఆపివేయాలని, నామినేషన్ సెంటర్ లోకి అభ్యర్థి తో పాటు,ఇద్దరు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

# వనదేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**- ప్రత్యేక పూజలు చేసిన దంపతులు**

రామగుండం జనవరి 28,( నిజం న్యూస్)బుధవారం గోదావరిఖని రెండవ మేడారంగా.. ప్రసిద్ధిగాంచిన గోదావరి నది సమీపంలోని,సమ్మక్క- సారలమ్మ జాతర ప్రాంగణంలో.. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు ఘనంగా పూజలు నిర్వహించి, అమ్మవారులకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.



# సీఎం కప్ రెండవ ఎడిషన్ ప్రారంభించిన వేలేరు మండలం ఎంపీడీఓ లక్ష్మిప్రసన్న

వేలేరు జనవరి 28(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేర్ మండలంలోని బుధవారం రోజున సీఎం కప్ రెండవ ఎడిషన్ పురస్కరించుకొని మండల స్థాయి క్రీడా ఉత్సవాలను స్థానిక గురుకుల పాఠశాలలో ప్రారంభించిన వేలేరు మండలం స్థానిక ఎంపీడీఓ లక్ష్మి ప్రసన్న ప్రారంభించారు.ఎంపీడీఓ తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ కొమి వేలేరు ఎస్ఐ. అజ్మీర సురేష్, మండల విద్యాధికారి మొగిలిచర్ల చంద్రమౌళి వేలేరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బిల్లా యాదగిరి శాలపల్లి గ్రామ సర్పంచ్ కూరపాటి అశోక్ ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్ ,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు అధికారులు,గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నో డ్యూ సర్టిఫికెట్ ఉచితంగా ఇవ్వాలి

**- కార్పొరేషన్ లో అక్రమంగా నో డ్యూ సర్టిఫికెట్ పేరు తో డబ్బులు వసూలు చేయడం సరైంది కాదు**
**- అక్రమ వసూళ్లు రద్దు చేయాలని డిమాండ్**
**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్**



రామగుండం జనవరి 28,( నిజం న్యూస్)రాష్ట్రంలో ఫిబ్రవరి 11 న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ లలో వివిధ డివిజన్ లలో కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారి నుంచి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో నో డ్యూ సర్టిఫికెట్ పేరు తో అక్రమంగా మూడు వేల రూ. వసూలు చేస్తున్నారని,ఇది ఎన్నికల నిబంధనల కు వ్యతిరేకం అని, దీనిని వెంటనే రద్దు చేసి అభ్యర్థులకు ఉచితంగా నో డ్యూ సర్టిఫికెట్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేసిన నిబందనావళిలో ఈ నో డ్యూ సర్టిఫికెట్ నిబంధన లేదని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని కమీషనర్ తో మాట్లాడి రద్దు చేయాలని అడగడం జరిగిందని ఆయన తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్వంత నిర్ణయాలు తీసుకుని అక్రమంగా నో డ్యూ సర్టిఫికెట్ పేరు తో డబ్బులు వసూలు చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధానం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ నిబంధన పెట్టడం సరైన పద్ధతి కాదని, ఒక అభ్యర్థి మరియు బలపరిచే వ్యక్తి పేరు పై ఆరు వేల రూ.వసూలు చేస్తున్నారని ఇది రద్దు చేయాలని ఆయన కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు.పోటీ చేస్తున్న అభ్యర్థుల కు ఉచితంగా నో డ్యూ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం,ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వేలేరు మండలం పిచర గ్రామం లోని శ్రీ సమ్మక్క--సారక్క జాతరలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన స్టేషన్ ఘన్పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి

వేలేరు జనవరి 28(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామం లోని శ్రీ సమ్మక్క--సారక్క జాతరలకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతుల కల్పనకు త్రాగునీటి సరఫరా సౌకర్యాలను, అలాగే తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్యం, మరియు హై మాస్ ఫ్లడ్ లైట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా అమ్మవార్లను టెంకాయ కొట్టి ధరించుకున్నారుఅనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా శ్రీ సమ్మక్క--సారక్క జాతరలకు వచ్చే వేలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయమని అధికారులకు తెలిపారు. వైద్య శిబిరాలు, పోలీస్ బందోబస్తు వంటి అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట్ల



విశ్రాంతి కేంద్రాలు, షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వేలేరు మండల తహసీల్దార్ కొమి, ఎంపీడీఓ లష్మిప్రసన్న, పిచర గ్రామ సర్పంచ్ అనిత నర్సింగరావు వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ నేత పసుల ప్రకాష్

**- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే..**

రామగుండం జనవరి 28,( నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు,32వ డివిజన్ అభ్యర్థి పసుల ప్రకాష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సమక్షంలో..ఆయన కాంగ్రెస్ పార్టీలోకి చేరగా,ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రకాష్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి,తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పసుల ప్రకాష్ తెలిపారు.రాబోయే



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 32వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్నట్లు,ఇది ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకేనని ఆయన వెల్లడించారు.32వ డివిజన్ అభివృద్ధినే ధ్యేయంగా పనిచేస్తానని,ప్రజలు తనకు అవకాశం కల్పించాలని పసుల ప్రకాష్ ఈ సందర్భంగా కోరారు.

# తల్లుల ఆశీర్వాదం,"నిజం ఎఫెక్ట్"


౨

50 మంది భక్తులు ఉంటే కాల్ చేయండి

- ఆర్టీసీ నిర్లక్ష్యం, భక్తులకు ఇబ్బందులు.
- మహాదేవపూర్ లో ప్రత్యేక ప్యాంటుకు బదులు సిరివంచాలో ఏర్పాటు.
- ఆర్టీసీ కూడా మహాదేవపూర్ పై కక్ష సాధింపు, గతంలో ప్రత్యేక పాయింట్ కానీ ఇప్పుడు లేదు.
- మహాదేవపూర్ పలిమెల మండల భక్తులకు తప్పని ఇబ్బందులు.
- ప్రత్యేక పాయింట్ కొరకు విన్నపించిన పట్టించుకోని ఆర్టీసీ.
- ఆర్ ఎం స్పందించి తక్షణమే ప్రత్యేక జాతర పాయింట్ ఏర్పాటు చేయాలి. భక్తులు.

మహాదేవపూర్ జనవరి 27 (నిజం న్యూస్) గత మేడారం జాతరకు ముందు 2020 మేడారం కు మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రత్యేక ఆర్టీసీ మేడారం జాతర పాయింట్లు, కొనసాగిస్తూ వచ్చింది కానీ ప్రధాన కూడలి అయినటువంటి మండలానికి బదులు, పక్క రాష్ట్రంలోని సిరివంచాలో ప్రత్యేక పాయింటును ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలు 50 మంది భక్తులు జమ అయితే ఫోన్ చేయండి అని చెప్పడం, మహాదేవపూర్ పలిమెల మండలానికి సంబంధించిన భక్తులపై ఆర్టీసీ కు ఎంత ప్రేమ ఉందో, అనేది తెలుస్తుంది. మహాదేవపూర్ ప్రధాన కూడలి మండల కేంద్రంగా, మహారాష్ట్ర చత్తీస్గడ్ తో పాటు పక్క జిల్లా మంచిర్యాలకు కూడా మేడారం వెళ్ళుటకు, ప్రధానంగా ఉన్నప్పటికీ, మహాదేవపూర్ లో ఏర్పాటు చేయాల్సిన మేడారం జాతర ప్రత్యేక ఆర్టీసీ పాయింట్ ను కాళేశ్వరం, సిరివంచ లో ఏర్పాటు చేసి, ఆర్టీసీ ఉన్నత అధికారులు మహాదేవపూర్ పాత తాలూకా అలాగే ఉమ్మడి మండల ప్రజలకు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించేలా పరోక్షంగా వ్యవహరిస్తూ మహాదేవపూర్ మండలం పై కక్ష సాధింపు చర్యలో భాగమేనని స్పష్టంగా కనపడుతుంది అంటున్నారు భక్తులు. మంగళవారం రోజు మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణం వద్ద, మేడారం జాతర వెళ్ళుటకు, శీలం దుర్గయ్య, లింగ్ కలగడ్డ కు చెందిన చెందిన,అంగడి మల్లయ్య ఆర్టీసీ బస్సుల సదుపాయం లేక పడుతున్న ఇబ్బందులను "నిజం న్యూస్" కు వివరించారు.

నిజం చెప్పుతాం

Nijam Cheputham Daily Newspaper 28-01-2026 - Telangana&AP Edition
https://www.nijamnews.in/clip/148853





**- మేడారం ప్రత్యేక పాయింట్ ఏర్పాటు.**
**- ఉన్నత అధికారుల ఆదేశాలతో, జాతర స్పెషల్ బస్సుల కేంద్రం.**
**- మహాదేవపూర్ నుండి 25 మంది భక్తుల రవాణా.**
**- ఆర్టీసీ ఎండి, రీజినల్ మేనేజర్ కు భక్తుల కృతజ్ఞతలు.**
**- మహాదేవపూర్ నుండి స్పెషల్ జాతర బస్సులు ప్రారంభించిన సర్పంచ్.**

మహాదేవపూర్ జనవరి 28( నిజం న్యూస్) సమ్మక్క సారలమ్మ భక్తులకు, ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సదుపాయం, లేకపోవడంతో తల్లుల ఆశీర్వాదానికి, భక్తులు ప్రైవేట్ వాహనాల ఆశ్రయం, రాత్రి పగలు తేడా లేకుండా, తల్లులకు స్మరిస్తూ, ప్రయాణ ప్రాంగణంలో పడిగాపులు కాస్తున్నారు," 50 మంది భక్తులు ఉంటే కాల్ చేయండి"ఆర్టీసీ నిర్లక్ష్య ధోరణి, భక్తులకు ఇబ్బందులు," "నిజం న్యూస్" అక్షరాలకు సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదం తో కదిలిన ఆర్టీసీ ఎంత్రంగం, ఉదయాన్నే ఉన్నత అధికారుల ఆదేశాలకు అమలుకు శ్రీకారం చుట్టి జిల్లా రవాణా శాఖ మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణంలో, సమ్మక్క సారలమ్మ జాతర మేడారం ప్రత్యేక బస్సుల కేంద్రాన్ని, ప్రారంభించడం జరిగింది." నిజంన్యూస్" అక్షరాలు, తల్లుల ఆశీర్వాదంతో అధికారుల్లో చలనం ప్రత్యేక స్పెషల్ బస్ కేంద్రాన్ని ఏర్పాటుతో, ఉమ్మడి మండల భక్తులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### మేడారం ప్రత్యేక పాయింట్ ఏర్పాటు....

మేడారం సమ్మక్క సారక్క జాతర, బుధవారం నుండి ప్రారంభమైతున్న క్రమంలో, ఉమ్మడి మండలం తో పాటు మహారాష్ట్ర అలాగే చత్తీస్గడ్, వయా మేడిగడ్డ నుండి వస్తున్న వందలాది భక్తులకు, ఇబ్బందులు కలుగుతున్నాయని "నిజం న్యూస్" కథనాన్ని ప్రచురించగా, రవాణా శాఖ ఉన్నత అధికారులు స్పందించి బుధవారం రోజు, మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణం నుండి మేడారం సమ్మక్క సారక్క జాతర కు భక్తులకు స్పెషల్ బస్సుల కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక బస్సుల ద్వారా భక్తులు తల్లుల దర్శనానికి బస్సులను అందుబాటులో తీసుకువచ్చి, స్పెషల్ బస్ పాయింట్ కేంద్రాన్ని, ప్రారంభించింది.

### ఉన్నత అధికారుల ఆదేశాలతో, జాతర స్పెషల్ బస్సుల కేంద్రం...

మండల కేంద్రం నుండి మేడారం ప్రత్యేక జాతర కొరకు అనేక సంవత్సరాలుగా, రెండు మండలాలతో పాటు రెండు రాష్ట్రాల, భక్తుల సౌకర్యార్థం కొరకు మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణం నుండి, మేడారం స్పెషల్ బస్సుల కేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు, మేడారం వెళ్ళుటకు సదుపాయాని, కొనసాగించే క్రమంలో రెండు సంవత్సరాలుగా, ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయకపోవడం, అనేక భక్తులు ఇబ్బందులకు గురికావడం, రెండు మండలాలు అలాగే రెండు రాష్ట్రాలకు సంబంధించి భక్తులకు ఎంతో, ఉపయోగంగా ఉండి ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణం, వద్ద మేడారం ప్రత్యేక కేంద్రం లేకపోవడం, భక్తులు పడుతున్న ఇబ్బందులు, తల్లుల ఆశీర్వాదం కొరకు, ప్రైవేట్ వాహనాల ఆశ్రయం భక్తుల ఆవేదనను 'నిజం న్యూస్" కథనాన్ని ప్రశ్నించింది, స్పందించిన రీజినల్ మేనేజర్ ఆర్టీసీ అలాగే మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టీసీ, 10 గంటల వ్యాధిలో జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి, మహాదేవపూర్ కేంద్రంగా స్పెషల్ మేడారం జాతర, కేంద్రాన్ని ఏర్పాటు చేసి, జాతిరాజ్ స్పెషల్ బస్సు ను అందుబాటులోకి తీసుకొచ్చి, భక్తులకు మేడారం రవాణా చేయడం జరిగింది.

### మహాదేవపూర్ నుండి 25 మంది భక్తుల రవాణా...

నిజం న్యూస్ అక్షరాలకు, సమ్మక్క సారక్క ఆశీర్వాదంతో ఉన్నత అధికారుల, చర్యలు మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణంలో మేడారం జాతర స్పెషల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, స్పెషల్ బస్సులో 25 మంది భక్తులతో మొదటి స్పెషల్ బస్ మేడారం రవాణా కావడం, భక్తుల్లో ఎంతో ఆనందాన్ని కనబరిచింది, మహదేవపూర్ నుండి ప్రత్యేక బస్సు, గత కొద్ది రోజుల ముందు నుండే ప్రారంభిస్తే, ఇప్పటికీ అనేకమంది ఆర్టీసీ ద్వారా మేడారం తల్లుల దర్శనానికి సులువుగా ఉండేదని, అయినప్పటికీ నిజం న్యూస్ అక్షరాలు తల్లుల ఆశీర్వాదం తో, రవాణా శాఖ రీజినల్ మేనేజర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, స్పందించి సారాలమ్మ కొలువుదీరే రోజు, తమకు స్పెషల్ బస్ అందుబాటులో రావడం పై భక్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, రీజినల్ మేనేజర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టిసి కు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మహాదేవపూర్ నుండి స్పెషల్ జాతర బస్సులు ప్రారంభించిన సర్పంచ్...

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, జిల్లా రవాణా శాఖ బుధవారం రోజు, మహాదేవపూర్ ప్రయాణ ప్రాంగణం లో, ప్రత్యేక జాతర స్పెషల్ కేంద్రం తోపాటు స్పెషల్ బస్సులు అందుబాటులోకి తీసుకురావడంతో, స్థానిక సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ తో పాటు, వార్డు సభ్యులు, జాతిర స్పెషల్ కేంద్రాన్ని ప్రారంభించి, మేడారం జాతరకు వెళ్లే ప్రత్యేక బస్సులు, సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. మేడారం కు వెళ్లే భక్తులు, జాతర స్పెషల్ బస్సులను ఉపయోగించుకోవాలని, తల్లుల ఆశీర్వాదం కొరకు జాతర స్పెషల్ నువ్వు వెళ్లే భక్తులకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని, ఆర్టీసీ స్పెషల్ జాతర బస్సుల్లో భక్తులు అధిక సంఖ్యలో ప్రయాణం చేయాలని, స్పెషల్ బస్సుల సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోని, తల్లుల దీవెనలు పొందాలని కోరారు, ఈ కార్యక్రమంలో,వార్డు సభ్యులు గడ్డం వెంకటస్వామి,రాజమౌళి, రాములు,సమ్మయ్య,చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి,అక్రమ్, స్పెషల్ కేంద్రం ఇంచార్జ్ బి ఎస్ రెడ్డి, కండక్టర్ బాలు, స్వామి రవీందర్, వాలంటీర్,నయ్యుమ్.లు ఉన్నారు.

## పోలేపల్లి సేజ్ వద్ద రోడ్డు ప్రమాదం



జడ్చర్ల జనవరి 28, (నిజం చెపుతాం)జడ్చర్ల పోలేపల్లి సేజ్ సమీపంలో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. విధుల్లో చేరేందుకు ఆటోలో వెళు ్తన్న కార్మికులను వెనక నుంచి పోలేపల్లి యూగ్లా కంపెనీకి చెందిన ప్రైవేటు బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 15 మందికి గాయాలు కాగా, వారిని 108, కంపెనీ అంబులెన్స్లలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారు సుప్రీం పైప్ పరిశ్రమలో పనిచేసే కార్మికులుగా గుర్తించారు. పోలీసులు విసరణ చేపట్టారు.

## ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ



జడ్చర్ల జనవరి 28, (నిజం చెపుతాం) ధ్యానమౌని కృష్ణయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లయ్య ఎల్లమ్మ దంపతుల స్వగృహంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి శివ స్వాములు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పంచామృత అభిషేకములు, అర్చనలు, భజనలు వేద ఉపన్యాసములు ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి గురు స్వాములు రాచమల్ల శేఖర్, లాలయ్య, నర్సింలు, వెంకటేష్, శ్రీనివాసులు, విష్ణు గురు స్వామి, రవి, నర్సింలు, తిరుపతి, ఎల్లయ్య, కేశవులు తదితరులు పాల్గొనడం జరిగింది

## సుద్దరేవు గ్రామంలో రైతుభీమా క్లైయిమ్ పరిశీలన.

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు.**



బయ్యారం:జనవరి.28.(నిజం చెపుతాం)సుద్దరేవు గ్రామానికి చెందిన రైతు మోకాళ్ల జంపయ్య అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో రైతుభీమా పథకం కింద క్లైయిమ్ ప్రక్రియ ఎంక్వయిరీ కోసం బుధవారం బాధిత కుటుంబాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు స్వయంగా వెళ్లి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మరణించిన రైతు కుటుంబ సభ్యులతో మాట్లాడి, అవసరమైన పత్రాల సేకరణ, ముఖ్యంగా మరణ ధృవపత్రం జారీ ఆలస్యానికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. రైతుభీమా క్లెయిమ్ వేగంగా పూర్తి చేయడానికి కావలసిన సహకారాన్ని అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.రైతుభీమా పథకానికి అర్హత కలిగిన పట్టాదారు రైతు మరణించిన వెంటనే ఆ సమాచారం సదరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియజేస్తే, క్లెయిమ్ ఫైలు తక్షణమే ప్రాసెస్ చేయడానికి వీలవుతుందని తెలిపారు.రైతుభీమా పథకం కింద మరణించిన రైతు కుటుంబానికి ప్రభుత్వం ₹5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని ఇది బాధిత కుటుంబానికి ఎంతో మద్దతు అవుతుందని తెలియజేశారు.

## సమగ్ర కుల గణన సర్వే డేటా ఎంట్రీ డబ్బులు చెల్లించాలని ఎంపీడీఓ కి వినతి



బయ్యారం:జనవరి.28.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల, ఆర్థిక,రాజకీయ సర్వే సంబంధించిన వివరాలు మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సేకరించారు.ఆ సర్వే సంబందించిన డేటా ఎంట్రీ ఆన్ లైన్ చేసిన వాటికి సంబంధించిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బయ్యారం ఎంపీడీవో దీపిక కు డేటా ఎంట్రీ ఆపరేటర్లు వినతి పత్రం ఇచ్చారు.సమగ్ర కుల గణన సర్వే అప్లికేషన్స్ డేటా ఎంట్రీ చేసిన 15 మందికి సంబంధించిన రుసుము రెండు సంవత్సరాలు కావస్తున్న డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని,ఈ విషయంపై గతంలో మండల అభివృద్ధి అధికారిని,కలెక్టర్ ని కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లిన కానీ ఆ సమస్యకు పరిష్కారం చూపలేదు.డబ్బుల చెల్లింపులు విషయంలో కాలయాపన చేయకుండా డేటా ఎంట్రీ చేసిన వారికీ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,ఇమ్మడి మానస,నేతకాని రవికుమార్,కావేటి కార్తీక్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో ఆల్పాహార విత్తరణ



మహబూబాబాద్ తొర్రూరు జనవరి 28(నిజం చెప్పుతాం)లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన బుధవారం తొర్రూరు బస్టాండ్ లో మేడారం వెళ్లే భక్తులకు మరియు ఆర్టీసీ సిబ్బందికి అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు.లయన్ వేముల మంజుల -మల్లికార్జున్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆల్పహార వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి,రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్, రీజియన్ సెక్రటరీ లయన్ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ ఉమా రెడ్డి, లయన్ సబిత, ఆర్టీసీ స్టాఫ్ సురేష్, మల్లికార్జున్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సమస్యలపై పోరాడాలి

**- సీపీఐ మండల కార్యదర్శి రాజన్నకు జర్నలిస్టుల పరామర్శ.**
**- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.**



మహబూబాబాద్ జిల్లా, కురవి,(నిజం చెపుతాం), జనవరి, 28 :మహబూబాబాద్ జిల్లా కురవి మండల సీపీఐ కార్యదర్శి కర్ణం రాజన్న అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగృహంలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న జర్నలిస్టులు బుధవారం ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించారు. టీయుడబ్ల్యూజే--(ఐజేయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో--కన్వీనర్ బేతమల్ల సహదేవ్, సంఘం మండల కోశాధికారి ఆమెడ నాగరాజు, ఎం.ఆర్.పీ.ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, జర్నలిస్ట్ కమటం నాగేశ్వర్ రావు లు రాజన్నను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజన్న త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని ఆకాంక్షించారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడిగా రాజన్నకు మంచి గుర్తింపు ఉందని, ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షించారు.

## మునిసిపల్ ఉద్యోగి కుటుంబానికి మునిసిపల్ పాలక వర్గం చేయూత





జడ్చర్ల జనవరి 28 (నిజం చెపుతాం) బ్రెయిన్ స్ట్రోక్ తో మృతిచెందిన అసిస్టెంట్ అకౌంటెంట్ తేజస్విని కుటుంబానికి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్ లు తమ ఒక నెల గౌరవ వేతనం ను అందించేందుకు నిర్ణయం. సుమారు రూ.1లక్ష కు పైగా తమ గౌరవ వేతనాల చెక్కును అందచేయనున్న పాలకవర్గం సభ్యులు. తేజస్విని కుటుంబ పరిస్థితి ని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన చైర్ పర్సన్ పుష్పలత. తన ఎమ్మెల్యే గా వచ్చే గౌరవ వేతనం లో నుంచి 1లక్ష రూపాయలు తేజస్విని కుటుంబానికి ఇవ్వనున్నట్లు వెల్లడి. అలాగే తేజస్విని కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే హామీ. ఈ నిర్ణయంతో దేశం కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు

# భక్తుల ట్రాక్టర్ బోల్తా, ఇద్దరు మృతి





**- పదిమందికి తీవ్ర గాయాలు, మృతులు ఇద్దరు కౌటాల వాసులు.**
**- మహా ముత్తారం మండలంలో అర్ధరాత్రి 12 గంటలకు ఘటన,**
**- క్షతగాత్రులకు జిల్లా ఆసుపత్రికి,అలాగే మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలింపు.**
**- శతకాత్రులు మహాదేవపూర్ మండలం తోపాటు కాటారం మండల వాసులు.**
**- ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స కొరకు మంత్రి ఆదేశం.**

మహాదేవపూర్ జనవరి 28( నిజం న్యూస్) మేడారం జాతరకు వెళ్లే భక్తుల డాక్టర్ బోల్తా పడి ఇద్దరు భక్తులు మృతి తో పాటు పదిమంది భక్తులు తీవ్ర గాయాలు పాలైన సంఘటన, బుధవారం అర్ధరాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహా ముత్తారం మండలం పెగడపల్లి కల్వర్టు వద్ద చోటుచేసుకుంది.బుధవారం రోజు మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన భక్తులు, అలాగే కాటారం మండలం తో పాటు, ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన భక్తులు అందరూ బంధువులు కావడంతో, బొమ్మ పూర్ గ్రామం నికి సంబంధించిన డాక్టర్లు మేడారం జాతర కు బయలుదేరడం జరిగింది. సాయంత్రం నాలుగున్నరకు ప్రయాణమైన భక్తుల ట్రాక్టర్, అర్ధరాత్రి 12 గంటల వరకు మహాముత్తారం మండలంలోని పెగడపల్లి వద్ద అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది.

**పదిమందికి తీవ్ర గాయాలు, మృతులు ఇద్దరు కౌటాల వాసులు.**

రెండు జిల్లాలకు సంబంధించి మేడారం జాతరకు ట్రాక్టర్లో వెళుతున్న 25 మంది భక్తులు ఉండగా, ట్రాక్టర్ బోల్తా పడడంతో, ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని ముత్యంపేట గ్రామ వాసులైన, తల్లి సునీత, కూతురు అక్షిత అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతురాలు సునీత భర్తకు, తీవ్ర గాయాలయ్యాయి, అలాగే మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన 8 మంది భక్తులకు, అలాగే కాటారంకు చెందిన 10 మంది భక్తులకు గాయాలు అయినట్లు సమాచారం, డాక్టర్ బోల్తా పడిన అనంతరం క్షతగాత్రులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది, అనంతరం మెరుగైన చికిత్స కొరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

**ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స కొరకు మంత్రి ఆదేశం.**

మేడారం జాతరకు వెళ్లే క్రమంలో డాక్టర్ బోల్తా పడి ఇద్దరు భక్తులు మృతి తో పాటు సుమారు, 15 మంది భక్తులకు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రికి తరలించడం జరిగిందన్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరి క్షతగాత్రులను పరామర్శించారు, గాయపడిన వారిని పరామర్శించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు, గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, ఆసుపత్రి సుపిండెంట్ లకు ఆదేశించారు మంత్రి శ్రీధర్ బాబు.

## డ్రైనేజీలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత



జడ్చర్ల జనవరి 28, (నిజం చెపుతాం) జనంపల్లి అనిరుద్ రెడ్డి శాసనసభ్యులు ఆదేశాల మేరకు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు కమిషనర్ జీ లక్ష్మారెడ్డి , 4 వ వార్డు కౌన్సిలర్ దేవా, డి ఈ మల్లేష్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీయాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది, మార్కౌట్ చేయడం జరిగింది"లిఅమర్ కృష్ణ లాడ్జి వరకు మార్కౌట్ చేయడం జరిగింది

## టి రేపాక గ్రామంలో మహిళా సంఘం భవనం మరియు సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల





ఆత్మకూర్(ఎం) జనవరి 28(నిజం చెపుతాం) ఆత్మకూరు మండల పరిధిలో టి రేపాక గ్రామంలో మహిళా సంఘం భవనం మరియు సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం భవనం స్థలం దాత బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ గడ్డమీది రాణి రమేష్ గౌడ్ సర్పంచ్ బండ శీను ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రెడిటేషన్ కార్డులు పెంచాలి-ప్రెస్ క్లబ్ ఏన్కూర్

**- అధ్యక్షుడు ధీరావత్.సందీప్ నాయక్**
**- మంత్రి పొంగులేటికి శ్రీనివాస్ రెడ్డికి ఏన్కూర్ జర్నలిస్ట్ ల విజ్ఞప్తి**
**జీవో మార్పుపై కృతజ్ఞతలు**




ఎన్కూర్ జనవరి28 (నిజం న్యూస్) మీడియా కార్డుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడి టేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రభుత్వం సవరణ జీవో 103ను జారీ చేయడంపై రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డిని ప్రెస్ క్లబ్ ఏన్కూర్ అధ్యక్షులు ధీరావత్.సందీప్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఏన్కూర్ ప్రధాన సెంటర్లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సందీప్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లాల్లో పనిచే స్తున్న జర్నలిస్టులందరికీ ఆయా ఎడిషన్ సెంటర్లలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జిల్లా అక్రెడిటేషన్ కమిటీల్లోనూ జర్నలిస్టు లకు స్థానం కల్పించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఏన్కూర్ ఉపాధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, తో పాటు అశోక్ రెడ్డి, రమేష్, ఠాగూర్, రాము, నరసింహ, చంద్రశేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రామకోటయ్య మృతదేహానికి ఘన నివాళులు అర్పించిన ప్రెస్ క్లబ్ సభ్యులు




బోనకల్ జనవరి 28 నిజం చెపుతాం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు పల్లా కొండల రావు తండ్రి మృతిచెందగా వారి పార్థివ దేహన్ని బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి,సీనియర్ జర్నలిస్ట్ తేనే వేంకటేశ్వర్లు,ప్రెస్ క్లబ్ సభ్యులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మందా సత్యానందం,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే,సభ్యులు మాగి ముకేష్,నాగటి రాజశేఖర్,కోణతలపల్లి నాగేశ్వర రావు తదితరులున్నారు.

## మున్సిపల్ ఎలక్షన్లో ఐదో వార్డ్‌లో ఒక నామినేషన్ రావడం జరిగింది.

నేరేడుచర్ల, జనవరి 28/నిజం చెపుతాం న్యూస్:పురపాలక సంఘ కార్యాలయం నేరేడుచర్ల 2 న సాధారణ మున్సిపల్ ఎన్నికలో భాగంగా ఈరోజు అనగా తేది : 28.01.2026 బుధవారం రోజున నేరేడుచర్ల పురపాలక సంఘ పరిధిలో ఉన్న 15 వార్డులకు గాను 05 వ వార్డు లో పార్టీ నుంచి 01 నామినేషన్ రావడం జరిగినది ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఒక్కరోజులో రూ.8 వేలకు పైగా పెరిగిన బంగారం ధరలు

బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల వేళ పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు చూస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,70,447కు చేరుకుంది. నిన్న రూ.1,62,380గా ఉన్న బంగారం ధర ఈరోజు రూ.8,000కు పైగా పెరిగింది.22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,000 పలికింది. వెండి ధర రూ.4,00,000 దిశగా పరుగెడుతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.75 లక్షలుగా ఉంది.ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ.26,821 పెరిగి రూ.3.83 లక్షలకు పలికి రికార్డు స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల బంగారం రూ.1.62 లక్షలకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సు 5,296.79 డాలర్లకు, వెండి ఔన్సు 114 డాలర్లకు చేరుకుంది. మరోవైపు, డాలర్ విలువ నాలుగేళ్ల కనిష్ఠానికి పడిపోయింది.



## ప్రపంచ మిలిటరీ శక్తిలో ఎవరెక్కడ!

డెబ్బయ్ ఏడవ రిపబ్లిక్ దినోత్సవం రోజున మన సైనిక బలగాల సత్తాను ప్రదర్శించారు. న్యూఢిల్లీ కర్తవ్య పథ్‌లో జరిపిన కవాతును చూసి దేశం యావత్ పులకించిపోయింది. ప్రతి దేశం రిపబ్లిక్ దినోత్సవం లేదా స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర ముఖ్య ఉదంతాలు ఉంటే ఆ రోజున ఇలాంటి విన్యాసాలను ప్రదర్శించి తమ శక్తి ఇదని ప్రపంచానికి చాటుతున్నాయి. ఈ సందర్భంగా కొందరు విశ్లేషకులు, కొన్ని టీవీ ఛానళ్లు ప్రసారం చేసిన కథనాలు, విశ్లేషణల్లో అతిశయోక్తులు దార్లాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ మిలిటరీ బలం బలగాల గురించి పరిమితంగా అయినా ఒక్కసారి అవలోకనం చేసుకోవటం అవసరం.మన దేశం 1,500 కిలోమీటర్ల దూరంలోని యుద్ధ నౌకలను దెబ్బ తీసే సామర్థ్యంగల దీర్ఘశ్రేణి క్షిపణి (ఎల్.ఆర్-ఎ.ఎస్.హెచ్.ఎం)తో చైనా, అమెరికా నౌకలను కూడా దెబ్బ తీయగలదని ఒక విశ్లేషకుడు చెప్పారు. అది నిజమే, ఎప్పుడు యుద్ధం వచ్చినపుడు, ఎదుటి వారు దాడికి దిగనంతవరకు మాత్రమే. హిందూ మహాసముద్ర అంతర్జాతీయ జలాల్లో ప్రవేశించిన ఏ దేశ నౌకనైనా వెంటనే పేల్చివేయటానికి ఉండదు. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమంటే అలాంటి క్షిపణులను తయారు చేసే దేశంగా మనం ఇటీవలనే సామర్థ్యం సంపాదించుకున్నాం. మన కంటే బలమైన మిలిటరీ శక్తి ఉన్న విషయాన్ని దాచి ప్రపంచంలో మనకు ఎదురులేదని ఎవరైనా చెపితే అది వాట్సాప్ పాండిత్యం తప్ప మరొకటి కాదు. వర్తమాన బలా బలాల గురించి ఈ సందర్భంగా చూద్దాం.మన దగ్గర ఐదు వేల కిలోమీటర్ల దూరం ప్రయోగించగల ఖండాంతర క్షిపణి అగ్ని-5 ఉంది. ఇతర దేశాలలో మినిట్‌మాన్-అమెరికా క్షిపణి 13,000 కిమీ, రష్యాలో ఆర్ఎస్-28 శాటమాన్ క్షిపణి పదకొండువేల కి.మీ, చైనా వద్ద డాంగ్ ఫెంగ్-41 రకం తొమ్మిది వేల కిలోమీటర్లు ప్రయాణించగలవి ఉన్నాయి. ఉత్తర కొరియా వద్ద గరిష్టంగా 15 వేల కిలోమీటర్లు ప్రయాణించే క్షిపణి తయారీలో ఉన్నట్లు ఊహాగానాలు. దాని దగ్గర శక్తివంతమైన ద్రీర్ఘశ్రేణి క్షిపణులు ఉన్నకారణంగా తేడా వస్తే తన మిత్ర దేశంగా ఉన్న జపాన్ మీద ప్రయోగించగలదనే భయంతోనే అమెరికా ఒళ్లు దగ్గర పెట్టుకొని వ్యవహరిస్తున్నది. ఇలా ఒకరిని మించి ఒకరు తమ ఆయుధాలకు పదునుపెట్టుకుంటున్నారు. ఈ పూర్వ రంగంలో మన దేశం కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని ఆయుధాలను తయారు చేసుకోవాల్సిందే అనటం నిర్వివాదాంశం. దీనిలో భాగంగానే అణ్వస్త్రాలను తయారు చేసుకొనే అవకాశాలను అట్టిపెట్టుకొని అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసేందుకు నిరాకరించాం. గతంలో రెండుసార్లు మనం అణుపరీక్షలు జరిపినపుడు మిత్రదేశం అంటూనే మన మీద కక్షతో అమెరికా ఒక్కటే ఆంక్షలు విధించింది. శత్రు వైరుధ్యాలు ఉన్నప్పటికీ చైనా అలాంటి చర్యలకు పాల్పడలేదు.మానవాళికి ముప్పు తెచ్చే యుద్ధాలు వద్దని ప్రతి ఒక్కరూ కోరుకోవాలి. కానీ ఉన్మాదంతో కొందరు ఊగిపోతున్నారు. పదిహేను వందల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని దెబ్బతీసే మన తాజా క్షిపణి ధ్వని వేగం (గాలిలో గంటకు 1,225 కిలోమీటర్లు) పది మాక్‌లంటే 12,250 కి.మీ వేగంతో ప్రయాణిస్తుందని పావు గంటలోనే పని ముగిస్తుందని చెబుతున్నారు. ఇది మన డిఆర్‌డిఓ శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనం. అయితే వారు ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది. రష్యా వద్ద 27 మాక్‌ల అవన్‌గార్డ్, చైనా వద్ద 27 మాక్‌ల డిఎఫ్-41, అమెరికా దగ్గర ట్రైడెంట్ 24, మినిట్‌మాన్ 23, రష్యా వద్ద 20.64 మాక్‌ల క్షిపణులు ఉన్నాయి. అందువలన మా దేవుడే అందరికీ అంటే ఎలా అంగీకరించటంలేదో ఇది కూడా అంతే. మన గొప్ప గురించి మనం చెప్పుకోవచ్చు తప్ప మనమే గొప్ప అంటే జనాలను తప్పుదారి పట్టించినట్లే. ప్రస్తుతం యుద్ధాల్లో కావాల్సింది ఎప్పటి సమాచారాన్ని అప్పుడు తెలియచేసే పరిజ్ఞానం. ఉక్రెయిన్‌కు అలాంటి సత్తా లేనప్పటికీ పశ్చిమ దేశాలు అందచేసిన సమాచారంతో గడచిన నాలుగు సంవత్సరాలుగా రష్యాను అడ్డుకోవటమే గాక, కొన్ని దాడులు కూడా చేయగలుగుతున్నదంటే కారణం అదే. ఆపరేషన్ సిందూర్‌లో తొలి రోజు మనకు ఎదురుదెబ్బలు తగలటానికి కారణం పాకిస్తాన్‌కు పశ్చిమ దేశాలు (అమెరికాతో సహా) అందించిన సమాచారమే కారణంగా కొందరు భావిస్తున్నారు.అందుబాటులో ఉన్న తాజా సమాచారం ప్రకారం మిలిటరీ అవసరాల కోసం వినియోగించే ఉపగ్రహాలు అమెరికా దగ్గర 247, చైనా 157, రష్యా 110, ఫ్రాన్స్ 17, ఇజ్రాయిల్ 12, ఇటలీ 10, మన దేశం 9, జర్మనీ 8, బ్రిటన్ 6, స్పెయిన్ 4 కలిగి ఉన్నాయి. అందువలన భూమి చుట్టూ తిరిగే అవి ఒకదాని వెనుక ఒకటి సమాచారాన్ని పసిగడితేనే 24 గంటల్లో ఏం జరుగుతుందనేది తెలుసుకోవచ్చు. మిలిటరీతో సహా అన్ని అవసరాలకుగాను అమెరికా 5,176, బ్రిటన్ 653, చైనా 623, రష్యా 181, జపాన్ 88 కలిగి ఉండగా మన దేశం 62 కలిగి ఉంది. అయితే ఈ ఉపగ్రహాలు సేకరించే సమాచారం కూడా మిలిటరీ అవసరాలకు ఉపయోగ పడుతుంది. ఈ కారణంగానే ప్రపంచంలో ఏమూల ఏమి జరిగినా అమెరికా ఇట్టే పసిగడుతున్నదంటే ఈ వ్యవస్థలే కారణం. ఇటువంటి ఏర్పాట్లు ఉన్నప్పటికీ ప్రపంచానికి భద్రత లేదని, తనకు అన్ని వైపుల నుంచీ ముప్పు ఉన్నదని అమెరికా ప్రపంచాన్ని నమ్మించేందుకు గోబెల్స్ ప్రచారం చేస్తున్నది. గ్రీన్‌లాండ్ ప్రాంతాన్ని తాము ఆక్రమిస్తామని చెప్పిన ట్రంప్ తమ దేశ రక్షణకు ఉన్న "గోల్డెన్ డోమ్" వంటి దాన్నే ఆ ప్రాంతానికి కూడా ఏర్పాటు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఏమిటిది అంటే గగనతలం నుంచి జరిగే దాడుల నుంచి రక్షణ కల్పించటం.కొన్ని దశాబ్దాలకు ముందే అమెరికా హాలీవుడ్ స్టార్‌వార్స్ పేరుతో సినిమాలు తీసింది. ఇప్పుడు నిజంగానే అలాంటి గగనతల యుద్ధాలు జరుగుతున్నాయా? అమెరికా కనుసన్నలలో పని చేసే సంస్థలు, కొందరు వ్యక్తులు రష్యా, చైనా ఈ రంగంలో ముందున్నాయని, ప్రపంచానికి ముప్పు ఉందని ప్రచారం చేస్తున్నారు. తాడిని తన్నే వాడుంటే వాడి తలదన్నేవాడు ఉంటాడన్నట్లుగా తెలివి ఏ ఒక్కరి సొత్తూ కాదు. అంతా రహస్యంగా జరుగుతున్న వ్యవహారం గనుక ఈ పోటీ గురించి చెబుతున్న అంశాలను అవుననీ, కాదని చెప్పలేముభూ కక్ష్యలో ఉపగ్రహాలను దెబ్బతీసే సాంకేతిక పరిజ్ఞానం (ఎసాట్) ప్రతి దేశం కలిగి ఉండాలని అందరూ చెబుతున్నారు. గగనతల కేంద్రంగా ఆయుధాలు కావాలని అమెరికా మిలిటరీ నిపుణులు బహిరంగంగానే చెప్పారు.ఈ విషయంలో రష్యన్లు, చైనీయులు తమ సామర్థ్యాలను ఎంతో ఆధునికంగా కనపరుస్తున్నారని, దాన్ని కాదనలేమని బ్రిటన్‌లోని డుర్హామ్ విశ్వవిద్యాలయ అంతరిక్ష పరిశోధనా కేంద్రం సహ డైరెక్టర్ బ్లెడిన్ బోవెన్ చెప్పాడు. నిజంగా అలాంటి వేదికలు ఇప్పుడు ఉన్నాయో లేదో చెప్పలేము గానీ అవసరమైన సాంకేతికతలను వారు చూపుతున్నారని అన్నాడు. ఒక ఉపగ్రహాన్ని నేరుగా దెబ్బ తీయటం, ఇతరంగా కూల్చివేయటం వాటిలో ఒకటి. భూతలం నుంచి సముద్రాల్లో నౌకలను ముంచివేయటం, టెర్మినళ్లను దెబ్బ తీయటం, ఎలక్ట్రానిక్స్ ద్వారా చేసేవన్నీ గగనతల పోరులో భాగమే అన్నాడు.ప్రస్తుతం ఉక్రెయిన్ పోరులో స్పేస్ ఎక్స్, స్టార్ లింక్ వంటి ప్రైవేటు ఉపగ్రహసేవలను అందించేవారు రష్యన్ల ఆయుధాలను పనిచేయకుండా అడ్డుకుంటున్నారని, సైబర్ దాడులకు పాల్పడుతున్నారని, అదే విధంగా రష్యా నుంచి సంకేతాలను అడ్డుకోవటాన్ని గమనించినట్లు బోవెన్ చెప్పాడు. గగనతల దాడుల ఆయుధాలను తయారు చేయకూడదన్న ఒప్పందాల మేరకు నాడు సోవియట్ వెనక్కు తగ్గిందని ఇప్పుడు రష్యా తిరిగి పూనుకున్నట్లు కనిపిస్తున్నదని రాండ్ స్కూల్ ప్రొఫెసర్ బ్రూస్ ఎం క్లింటాక్ ఆరోపించాడు. సాధారణంగా గగనతలంపై రష్యా పరిమితంగానే ఆధార పడుతుందని, అదే అమెరికా తన ఆర్థిక వ్యవస్థ, యుద్ధాలకు గరిష్టంగా ఆధారపడుతున్నది. రోజువారీ ఉపగ్రహ ప్రయోగాలను చూస్తే చైనా కూడా అదే బాటలో ఉన్నట్లు కనిపిస్తున్నదని క్లింటాక్ చెప్పాడు. ముందే చెప్పుకున్నట్లు ట్రంప్ ప్రస్తావించిన "గోల్డెన్ డోమ్" ఏర్పాటుకు 1983 నాటి అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్